జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 281 | హైదరాబాద్, ఆగష్టు 01 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# బహుజన సంస్థను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత బహుజనులదే : ప్రొఫెసర్ ఖాసీం








## ఘనంగా స్నేహ సంస్థల జనరల్ బాడీ మీటింగ్ ....

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజనులగురించి చెప్పే మీడియా సంస్థలు నేడు కరువయ్యాయని , పత్రికలు , చానళ్ళు కొన్ని పార్టీలకు కరపత్రాలుగా మారాయన్నారు ప్రొఫెసర్ ఖాసీం . నాంపల్లి లోని పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం లో జరిగిన స్నేహ సంస్థల జనరల్ బాడీ మీటింగ్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాడు శ్రీ శ్రీ చెప్పినట్టు “”కట్టుకథకు , పెట్టుబడికి పుట్టిన విష పుత్రికలు పత్రికలు “”అన్న చందంగా కొన్ని పత్రికలు మారాయని , బహుజన నాయకుల గురించి , బహుజనుల సమస్యల పరిష్కారం గురించి పాటుపడే పత్రికలకు తోడ్పాటు అందించాల్సిన గురుతర బాధ్యత బహుజనులదే అన్నారు . మాస్టర్ కీ (అంబేద్కర్ టివి )ఛానల్ ఈ విషయంలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు . అధిక సంఖ్యాకులైన బహుజనులను భావజాల పరంగా చైతన్య పరిచే బాధ్యత మనదే అన్నారు . సుదీర్ఘంగా రాజ్యాధికారం సాధించిన నాడే బహుజన అభివృద్ధి సాధ్యమవుతుంది అన్నారు . నాటి నుండి నేటి వరకు ఎవరు అధికారం లోకి రావాలన్నా వారి వారి అనుబంధ పత్రికలు అందించిన చేయూతనే అన్నారు . బహుజన రాజ్యం రావాలంటే బహుజన ఛానల్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు . అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లతో అభివృద్ధి సాధించిన ప్రతీ ఒక్కరు మిగతా బహుజనులకు సహాయకారిగా ఉండాలన్నారు . భవిష్యత్తు మొత్తం యువతదేనని వారి భావజాలాన్ని మార్చగల శక్తి ఒక్క మీడియాకే ఉందన్నారు .



**ఈ సమావేశంలో స్నేహ సంస్థల చైర్మన్, పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్ వీఆర్ఎస్ మాట్లాడుతూ ...** స్నేహ క్లబ్ అనేది పే బ్యాక్ టు సొసైటీ అన్న నినాదంతో ప్రారంభ మయ్యిందని 12 కోట్లతో ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న పిల్లలకు చేయూత అందించిన ఏకైక సంస్థ దేశం మొత్తంలో స్నేహ సంస్థలు ఒక్కటే అని అన్నారు . జిల్లాలలో గవర్నర్ లను , మ్యారేజ్ బ్యూరో లను ఏర్పాటు చేయడంతో ప్రారంభమై నేడు 45 కోట్ల రూపాయల డిపాజిట్లలో బహుజనుల కొరకు స్నేహ మ్యాక్స్ లను నడుపుతున్నామన్నారు .

(మిగతా 2లో..)

# రసాబాసర!
## అట్టుడుకుతున్న ట్రిపుల్ ఐటీ



హైదరాబాద్, : విద్యార్థుల ఆందోళనలతో బాసర ట్రిపుల్ ఐటీ అట్టుడుకుతోంది. విద్యాశాఖ మంత్రి సబితా ఇచ్చిన హామీ మేరకు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ విద్యార్థులు నిరవధిక ఆందోళనకు దిగారు. మెస్ కాంట్రాక్టును రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్ తోపాటు విశ్వవిద్యాలయానికి తక్షణమే పూర్తి స్థాయి కులపతి, ఉపకులపతిని నియమించాలని విద్యార్థులు శనివారం ఉపవాస దీక్షకు దిగి ఆందోళనకు శ్రీకారం చుట్టారు. మరోవైపు విద్యార్థుల ఆందోళనకు బాసటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీజేపీ నాయకులు బాసరరాగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు నేతృత్వంలో బీజేపీ నేతలు ట్రిపుల్ ఐటీ ముందు ఆందోళనకు దిగారు. వెంకటేష్ అనే కార్యకర్త కాళ్లపై నుంచి పోలీసు వాహనం వెళ్లడంతో ఆయన కుడి కాలు విరిగింది. ఇదిలా ఉండగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలంటూ ట్రిపుల్ ఐటీ పేరెంట్స్ కమిటీ ఆదివారం సాయంత్రం హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ఉ ంటున్న మంత్రి సబితా ఇంటిని ముట్టడించారు. పోలీసులు రంగంలోకి దిగి అదుపులోకి తీసుకున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులతో ఇంఛార్జీ వైస్ ఛాన్సలర్ (వీసీ) ఆచార్య వేదుళ్ల వెంకటరమణ చర్చలకు ఆహ్వానించారు. విద్యార్థులు ఈ ప్రతిపాదనకు ససేమిరా అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఎటువంటి డిమాండ్లకు వచ్చేది లేదని తెగేసి చెప్పారు. దీంతో ఆందోళన మళ్లి మొదటికి వచ్చినట్లయ్యింది. ఆందోళన విరమించకపోతే విద్యార్థులకు షోకాజ్ నోటీసు తర్వాత కూడా మారకుంటే సస్పెన్స్ వేటు వేస్తామని వెంకటరమణ హెచ్చరించడంతో విద్యార్థులు ఆందోళనలు మరింత ఉధృతం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొన్ని రోజుల పాటు ట్రిపుల్ ఐటీని మూసివేయాలన్న ప్రతిపాదనకు విద్యాశాఖ వర్గాలు వచ్చినట్లు తెలుస్తోంది.

# రిటైర్మెంట్ టైమ్‌లో మరోసారి
## సీజేఐ ఎన్వీ రమణ ఘాటు వ్యాఖ్యలు



న్యూ రాయ్‌పూర్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఇవ్వాళ ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తోన్నారు. న్యూ రాయ్‌పూర్‌లోని హిదయతుల్లా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం కన్వొకేషన్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉ ద్దేశించి ప్రసంగించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందనే విషయాన్ని పునరుద్ఘాటించారు. నిన్న ప్రధాని సమక్షంలో.. శనివారం నాడు దేశ రాజధానిలో ఏర్పాటు చేసిన అఖిల భారత జిల్లా న్యాయ సేవా అథారిటీ సదస్సులో సీజేఐ ఎన్వీ రమణ పాల్గొన్న విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో ఆయన ప్రసంగించారు. న్యాయ వ్యవస్థను ప్రతి ఇంటి గడపకూ చేర్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ పేర్కొన్నారు.

అది బాధాకరం.. ఇవ్వాళ కూడా ఈ కన్వొకేషన్‌లో తన అభిప్రాయాలను ఆయన ముక్కుసూటిగా వెల్లడించారు. ఆధునిక స్వతంత్ర భారతదేశ ఆకాంక్షలను నిర్వచించే సుప్రీం డాక్యుమెంట్ (రాజ్యాంగం) అనేది ఇవ్వాళ న్యాయ విద్యార్థులు, లీగల్ ప్రాక్టీషనర్లు, కొంతమంది ప్రజలకు మాత్రమే పరిమితం కావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం అనేది ప్రతి పౌరుడి మనోభావాలను ప్రస్ఫూటింపజేస్తుందని అన్నారు.

## హిందూ మహాసముద్రంలో కూలిన చైనా రాకెట్



చైనా :హమ్మయ్యా.. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 23 టన్నుల బరువు ఉండే చైనాకు చెందిన లాంగ్ మార్చ్-5 3 క్యారియర్ రాకెట్ కు చెందిన భారీ శకలాలు హిందూ మహాసముద్రంలో పడ్డాయి. వీటికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. తూర్పు,ఆగ్నేయాసియా దేశాల ప్రజలు ఈ దృశ్యాలను ఉల్కాపాతంగా భ్రమించి వీడియోలు తీసుకొన్నారు. శనివారం రాత్రి 10.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికా స్పేస్ కమాండ్ విభాగం కూడా ఈవిషయాన్ని నిర్ధారించింది. కాగా, చైనా తన సొంత అంతరిక్ష కేంద్రం టియాంగాంగ్ ను నిర్మిస్తోంది. ఇందుకు అవసరమైన మాడ్యూళ్లను లాంగ్‌మార్చ్ 5బీ రాకెట్ ద్వారా తరలిస్తోంది. తాజాగా ఈ రాకెట్ ద్వారా మాడ్యూళ్లను అంతరిక్ష కేంద్రానికి తరలిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. రాకెట్ నుంచి బూస్టర్ విడిపోయే సందర్భంలో లోపం తలెత్తింది. దీంతో రాకెట్ నియంత్రణ కోల్పోయి హిందూ మహాసముద్రంలో పడింది.

## హైదరాబాద్ చేరుకున్న సీఎం



హైదరాబాద్ :సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్నారు. ఐదురోజుల పాటు హస్తినలో బిజీబిజీగా గడిపిన కేసీఆర్.. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన పై ప్రతిపక్షాలు విమర్శనాస్త్రాలు ఎక్కు పెట్టాయి. రాష్ట్రంలో ప్రజలు వరదలతో అల్లాడుతుంటే సీఎం పత్తా లేకుండా పోయారని పేర్కొన్నాయి. మంత్రి కేటీఆర్ కూడా ఇంటికే పరిమితం అయ్యారంటూ ఆరోపణలు గుప్పించాయి.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది.

# బహుజన సంస్థను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత బహుజనులదే : ప్రొఫెసర్ ఖాసీం












(మొదటి పేజీ తరువాయి)

బహుజన స్త్రీ ఎవ్వరి వద్ద చేయి చాచి డబ్బులు అడగకూడదనే స్నేహ మ్యాక్స్ ను ఏర్పాటు చేశామన్నారు . బహుజనుల పుస్తకాల కొరకు ఎవరూ వెతకాల్సిన అవసరం లేకుండా బహుజన బజార్ ను , బహుజనుల సమస్యలను , అభ్యుదయ వాదుల సమస్యలను ప్రతిభింభించే విధంగా బహుజన మీడియా గా మాస్టర్ కీ , స్నేహ చానల్లను , ప్రజాపాలన జాతీయ దినపత్రికను ఏర్పాటు చేశామన్నారు . బుద్ధుడు , అంబెడ్కర్ , పూలె చిత్రపటాలతో ఉన్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ మాత్రమే అని అన్నారు . మన పిల్లలకి షేర్లు ఎలా ఉంటాయో తెలిపే విధంగా మన ఛానల్ ను



**లక్ష రూపాయల చెక్కును డాక్టర్ శివ భాగ్యారావు కు అందజేసిన అమిరిశెట్టి రమాదేవి**

కూడా సాటిలైట్ ఛానల్ గా మార్చుడానికి , పబ్లిక్ ఇష్యు కి తీసుకు వెళ్ళ నున్నట్లు ఆయన తెలిపారు . ఈ సందర్బంగా అంబెడ్కర్ టివి ఛానల్ డిప్యూటీ చైర్మన్ లు గా నేరెళ్ల కోటేశ్వర రావు , గురజాల శ్రీనివాస రావు , భిక్షమయ్యలను నామినేట్ చేశారు . బహుజనుల సమస్యలు బోలెడు అని , ఎంత ఖర్చు చేసినా , పోరాడినా కాని పనులు మీడియా వల్లనే సాధ్యమని అందుకే మీడియా ద్వారానే బహుజన సమస్యలు పరిష్కరిద్దామని , రాజ్యాధికారం సాధిద్దామని అన్నారు . అందరి సహకారంతో మాస్టర్ కీ , స్నేహ , ప్రజాపాలన ను ముందుకు తీసుకెళ్ల నున్నట్లు ఆయన తెలిపారు .

**రిటైర్డ్ జడ్జి సంజీవయ్య మాట్లాడుతూ**

పే బ్యాక్ టు సొసైటీ అన్న నినాదంతో సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చే విధంగా ప్రతీ బహుజనుడు పాటుపడాలన్నారు . శ్రమ దోపిడీ కి గురవుతున్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు . స్త్రీ లకు సమాన విద్య ఉండాలని నాడు సావిత్రి భాయి పూలె పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని , తోటి వారికి సహాయం చేయాలన్న ఆలోచన ప్రతీ మనిషిలో ఉండాలన్నారు .

**స్నేహ మ్యాక్స్ సీఈవో అల్లాడి పున్నారావు మాట్లాడుతూ**

ఒక కుగ్రామంలో ప్రారంభించిన మ్యాక్స్ నేడు 200 గ్రామాల్లో బహుజనులకు అందునా ముఖ్యంగా మహిళలకు ఆర్ధిక సహకారం అందిస్తుందన్నారు . మ్యాక్స్ లో డిపాజిట్ చేస్తే బ్యాంక్ కంటే ఎక్కువ వడ్డీ ని ఇస్తున్నామన్నారు . మ్యాక్స్ ద్వారా వచ్చిన లాభాలను తిరిగి చారిటి ల రూపంలో ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు . రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతీ మహిళకు చేయూత అందించడమే మ్యాక్స్ లక్ష్యం అన్నారు .

**స్నేహ చిట్స్ గురించి స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ ఎస్ . రామకృష్ణ మాట్లాడుతూ**

ప్రతీ బహుజనుడు లబ్ది పొందేలా రిజిస్టర్డ్ చిట్స్ లను ప్రవేశ పెట్టామన్నారు . గత 10-15 సంవత్సరాలనుండి స్నేహ చిట్స్ సేవలను అందిస్తుందన్నారు .

**ఎలెక్ట్రానిక్ మీడియా గురించి పార్స్ కోశాధికారి,అంబేద్కర్ టివి డిప్యూటీ చైర్మన్ గా నియమితులైన గురజాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ...**

మాస్టర్ కీ (అంబేద్కర్ టివి )ఛానల్ బహుజనుల ఛానల్ అని బహుజనుల సమస్యలను ఏకరువు పెట్టడానికి ,పరిష్కారాలు చూపడానికి అంబెడ్కర్ ఛానల్ దోహద పడుతుందన్నారు . ఈ ఛానల్ లో యజమానులుగా బహుజనులే ఉంటారన్నారు .



**లక్ష రూపాయల చెక్కును డాక్టర్ శివ భాగ్యారావుకు అందజేసిన కటికల రవికుమార్**

మహనీయుల బొమ్మలతో బహుజనుల కు ఉన్న ఏకైక సాధనం మాస్టర్ కీ (అంబేద్కర్ టివి )ఛానల్ అన్నారు . ఈ ఛానల్ లో భాగస్వామిగా కావడం ఆనందంగా ఉందన్నారు . బహుజనులలో ఒక కదలిక ఈ ఛానల్ వాళ్ళ మొదలైందన్నారు . ఇప్పటికే ఈ ఛానల్ ద్వారా తన నియోజక వర్గంలో చాలా వరకు బహుజనుల సమస్యలు పరిష్కరించామన్నారు . ఈ విషయంలో మాస్టర్ కీ (అంబేద్కర్ టివి )ఛానల్, ప్రజాపాలన చాలా వరకు దోహద పడ్డాయన్నారు . ప్రజాస్వామ్య బద్దంగా ఛానల్ ను నడుపుతున్న శివ భాగ్యారావు కు ధన్యవాదాలు తెలిపారు .

**పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు మాట్లాడుతూ ...**

అల్ప సంఖ్యాకులు పాలకులుగా , అధిక సంఖ్యాకులు బాధితులు గా ఉన్నారని , జనాభా నిష్పత్తి ప్రకారం మీరెంతో మీకంత మేమెంతో మాకంత అన్న నినాదంతో పార్స్ ముందుకు వెళుతుందన్నారు . బహుజన రాజ్యం సాధించ డానికి పార్స్ ఒక్కటే మార్గం అన్నారు . సమన్యాయం,స్త్రీ లకు సమానత్వం పార్స్ తోనే సాధ్యం అన్నారు . రిజర్వేషన్లు వద్దని రిప్రజెంటేషన్లు ముద్దని పార్స్ పోరాడుతుందన్నారు . నాలుగు లక్షల జనాభా ఉన్న ప్రతీ కులానికి ప్రాతినిధ్యం ఉండాలన్నారు .

**బహుజన బజార్ గురించి స్నేహ సంస్థల ఎం డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ**

2020 నుండి బహుజన బజార్ తన సేవలను అందిస్తుందన్నారు . బహుజన సాహిత్యం కొరకు , బహుజన రచయితల పుస్తకాల కొరకు ఈ ఈ కామర్స్ వెబ్ సైట్ ను రూపొందించడం జరిగిందన్నారు . ఎవరికి కావలసిన పుస్తకాన్ని వారికి అందజేయడం బహుజన బజార్ లక్ష్యం అన్నారు . మహనీయుల పుస్తకాలను ఇందులో పొందుపరుస్తున్నామన్నారు . ఈ సైట్ ద్వారా వచ్చే లాభాలు తిరిగి చారిటి కె ఉపయోగిస్తున్నామన్నారు .

**అంబేద్కర్ టివి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన నేరెళ్లకోటేశ్వరరావు మాట్లాడుతూ**

నమ్మకం అనే పునాదిపై ఏర్పడిందే స్నేహ సంస్థలు అన్నారు . అదే నమ్మకంతో బహుజనాభివృద్ధి కి పాటు పడుతున్న శివ భాగ్యారావు వెంట అందరు నడవాలన్నారు

స్నేహ క్లబ్ తెలంగాణ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ...

గత 20 సంవత్సరాల నుండి తనకు స్నేహ సంస్థలతో అనుబంధం ఉందన్నారు . ప్రభుత్వ హాస్టల్ లలో విద్యార్థులకు సహాయం చేయడంతో ప్రారంభమై నేడు 15 సంస్థలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు .

**పార్స్ ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ కటికల రవి కుమార్ మాట్లాడుతూ ...**

బహుజనులందరు ఏకం కావాలని ,అప్పుడే రాజకీయ సాధికారత సాధ్యమవుతుందన్నారు . సామాజిక , ఆర్థిక బానిసత్వం లో మగ్గుతున్న వారికి అంబెడ్కర్ బిక్ష వల్లే అభివృద్ధి చెందారన్నారు . తన శక్తి మేరకు ఈ సంస్థ అభివృద్ధికి తోడ్పడతానన్నారు .















అంబేద్కర్ టివి ఛానల్ డైరెక్టర్ కోఆర్డినేషన్ ఆరెపల్లి రాజేందర్ మాట్లాడుతూ ....

స్నేహ , మాస్టర్ కీ ముందుకు సాగాలంటే బహుజనుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు . మీడియాను బలంగా నిలబెట్ట గలిగితే రాజ్యాధికారం మనదే అన్నారు . బహుజనులందరు ఐక్యంగా ఉంటేనే మన గొంతు బలంగా వినిపించ గలుగుతామన్నారు

**లోక్ జనశక్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమ రావు మాట్లాడుతూ ....**

ఓటు చైతన్యం లేకపోతె ఎంత కష్టపడినా బూడిదలో పోసిన పన్నీరే అవుతుందన్నారు . ఓటును సక్రమంగా వినియోగించుకునేందుకు అవగాహన కల్పించాలన్నారు . మన సంస్థల్ని మనమే అభివృద్ధి చేసుకోవాలన్న అంబెడ్కర్ తలంపును నిజం చేస్తున్న శివ భాగ్యారావు కు ధన్యవాదాలు తెలిపారు .ప్రజాపాలన దినపత్రిక గురించి గుంజి నరసింహ రావు ,అమిరిశెట్టి రమాదేవి మాట్లాడుతూ ప్రతీ బహుజనుడు పారిశ్రామిక వేత్త కావాలన్నదే బహుజన పేజెస్ లక్ష్యమని అన్నారు .

స్నేహ పెళ్ళిపిలుపు గురించి మాట్లాడిన డాక్టర్ పరమశివన్ 2002 లో మ్యారేజి



**లక్ష రూపాయల చెక్కును డాక్టర్ శివ భాగ్యారావు కు అందజేసిన ప్రొఫెసర్ శ్యాం సుందర్**

**మాస్టర్ కీ టివి (అంబేద్కర్ టివి, స్నేహ టివి ప్రసారం కావడానికి ఉపకరించే సెటప్ బాక్స్ ను ముఖ్య అతిధి ప్రొఫెసర్ ఖాసీం,శివ భాగ్యారావు చేతుల మీదుగా ఆవిష్కరించగా, సెటప్ బాక్స్ తయారీదారులు హనుమంతరావు అది ఎలా పనిచేస్తుందో అందరికీ వివరించారు...**

బ్యూరో ప్రారంభించి బహుజనులను ఒక ఇంటి వారిని చేస్తున్నామన్నారు .

ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రమాదేవి,ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ , కటికల రవికుమార్ లు లక్ష రూపాయల చెక్కులను శివ భాగ్యారావు కు అందజేశారు . రిటైర్డ్ జడ్జి సంజీవయ్యను పార్స్ లోకి ఆహ్వానిస్తూ కండువా కప్పి సన్మానించారు,ఆయనను ఉదయగిరి నియోజక వర్గంనుండి పోటీ చేయవలసిందిగా సూచించారు . మాజీ ప్రొఫెసర్ ఎం ఎన్ భూషి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన పే బ్యాక్ టు సొసైటీ తూచ తప్పకుండా ప్రతి ఒక్క బహుజనుడు పాటించినట్లయితే బహుజనులందరు ఆర్థిక పురోభివృద్ధి చెందుతారన్నారు. ఈ సందర్భంగా ఎంఎన్ భూషిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు గురజాల శ్రీనివాస్ రచించిన కమ్యూనికేషన్ స్కిల్స్ అనే పుస్తకాన్నీ శివ భాగ్యారావు ఆవిష్కరించారు .తెలంగాణ స్టేట్ కో-ఆర్డినేటర్ నాగుల శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ పార్స్‌లో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో పార్స్‌ను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తా అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మాశర్మ వ్యవహారించారు




మాస్టర్ కీ టీవీ చానెల్ లో బొజ్జ భిక్షమయ్య తో ముఖాముఖి కార్యక్రమం 25 ఎపిసోడ్స్ పూర్తి అయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు 25 ఎపిసోడ్స్ లో పాల్గొని చర్చలు నిర్వహించిన వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జి. రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్నేహా సంస్థల చైర్మన్ డా. కె. శివభాగ్యారావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు బహుజన మేధావులు పాల్గొని మాస్టర్ కీ టీవీ చానెల్ ను సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి వారి మన్ననలను పొందాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మేడిపల్లి వరంగల్ ప్రధాన రహదారిలో పిల్లర్ నెంబర్111, డీ మార్ట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన చెవి,తల, మెడకు సంబంధించిన కేకేఆర్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, మద్ది యుగంధర్ రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యంతో కలసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండి డాక్టర్ కె వెంకట నాగేందర్ రెడ్డి, డాక్టర్ నీతా రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ లో ట్రైనీ ఎఫ్ బివోలు



జన్నారం, జూలై 31, ప్రజాపాలన: కవ్వాల్ టైగర్ జోన్ లోని ఇందన్ పెల్లి రెంజ్ లో ట్రైనీ ఎఫ్ బివోలు ఆదివారం పర్యాటించారు, హైదరాబాద్ లోని దులపెల్లి పారెస్టు అకాడమీలో శిక్షణ పొందుతున్న యబైరెండు మంది ఎఫ్ బివోలు ఆదివారం ఇందన్ పెల్లి రెంజ్ లోని నీటి నిల్వలు గ్రాస్ ల్యాండ్ తో పాటు అడవిలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు, అడవిలో చేపడుతున్న పనులు అడవుల రక్షణ పై ఇందన్ పెల్లి రెంజ్ ఆఫీసర్ హఫీజొద్దిన్ కు వారికి వివరించారు, వారి వేంట ఇందన్ పెల్లి రెంజ్ సెక్షన్ ఎఫ్ బివోలున్నారు.

# రోజులు గడుస్తున్నా అందని పరిహారం..



మంచిర్యాల టౌన్, జూలై 31, ప్రజాపాలన: భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ శేనిగరపు అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన పి. ఆశన్న సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అతిభారీ వర్షాలు , వరదలు ఎక్కువ రావడంతో జిల్లాలో జన్నారం నుండి వేమనపల్లి గోదావరికి ఇరువైపుల ఉన్న గ్రామాలను బ్యాక్ వాటర్ వరదతో ముంచేత్తింది. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, రాం నగర్, ఎల్ఐసి కాలనీ , ఇతర కాలనీలు కూడా వరదలో నీటిలో మునిగిపోయినాయి. ఈ ప్రమాదం నుండి ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం. బాధ్యత రహిత్యంగా వ్యవరించిందని. వరదలో సర్వం కోల్పోయిన దాంట్లో బాలాజీ నగర్ కి చెందిన ఒక మహిళా తన ఇంటి వద్ద ఆత్మహత్య చేసుకోవడం విచారకారం అని అన్నారు. ప్రజలు తమ ఇండ్లను కోల్పోయారు, ఆర్థికంగా నష్టపోయారు. నష్ట పోయిన ప్రజలకు న్యాయం చేయవల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు , ఎంపీ,స్థానిక జిల్లా కలెక్టర్ మొక్కుబడిగా సందర్శించారు. నష్ట పోయిన వారి నుండి దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇన్ని రోజులు గడిచిన ప్రభుత్వం ఒక్కరికి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని ప్రశ్నించారు. వెంటనే వరద బాధితులకు ఒక్క లక్ష ఆర్థిక సహాయం చేయాలని డిమండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రామలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, అశోక్, దాసరి రాజేశ్వరి, ఎర్మ పున్నం జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క



మధిర జులై 31 ప్రజాపాలన ప్రతినిధి మధిర పట్టణ కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సూచించారు ఆదివారం పట్టణంలోని మధిర చెరువు కట్టపై ఐదు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ట్యాంక్ బండ అభివృద్ధి పనులను పరిశీలించారు అనంతరం మరో ఐదు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ట్యాంక్ బండపై ఆరు అంగణాలతో రహదారి నిర్మిస్తే ఏదైనా వాహనం వస్తే పగిలిపోతుంది కదా! ట్యాంకుబండ పనులను పర్యవేక్షణ చేస్తున్న సిబ్బందిని ప్రశ్నించారు దీనికి సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మిస్తున్నట్లు వారు వెల్లడించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను దీర్ఘకాలంగా నాణ్యత ఉండేవిధంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పారుపల్లి విజయ్ కర్నాటి రామారావు దుంపా వెంకటేశ్వర రెడ్డి యూత్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మునుగోటి వెంకటేశ్వర్లు ఆదిమూలం శ్రీనివాసరావు మాగం ప్రసాద్ బోడెపుడి గోపి తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌సి వర్గీకరణ చేయాలని కొనసాగుతున్న రిలే దీక్షలు



మంచిర్యాల టౌన్, జూలై 31, ప్రజాపాలన: ఎస్ సి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ఎంఆర్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగించారు. పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ, స్థానిక ఐ బి చౌరస్తా లో రిలే నిరాహార దీక్ష 3వ రోజు చేరగా ఆదివారం ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జి కల్వల శరత్ మాదిగ దండలు వేసి ప్రారంభించారు. ఈ దీక్షకు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి శ్రీపతి, అంబేద్కర్ సంఘం జిల్లా చీఫ్ ఆర్గనైజర్ అట్కపురం రాయలింగు లు అంబేద్కర్ సంఘం తరపున మద్దతు తెలిపారు. ఈ సదర్భంగా రామగిరి శ్రీపతి మాట్లాడుతూ ఎస్ సి ల వర్గీకరణ ఎ, బి, సి, డి లుగా చట్టబద్దత కోసం మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 28 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న తరుణంలో బి జె పి పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్ సి లని వర్గీకరిస్తాం అని హామీ ఇచ్చి తీర కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక వర్గీకరణ మాట మార్చడం బాధాకరం, వర్గీకరణ కోసం గల్లి నుండి ఢిల్లీ దాక సభలు సమావేశాలు మాదిగలు పెడితే ఆ సభలకు,సమావేశాల కి వచ్చి వర్గీకరణ చేస్తాం అని మాదిగల కి హామీ ఇచ్చి మాట తప్పడం చాల బాధాకరం అన్నారు. ఈ నెల 2,3 తేదిలలో బి జె పి ప్రభుత్వం హైదరాబాద్ లో జాతీయ మహా సభలు నిర్వహించిన సందర్భంగా ఏం ఆర్ పి ఎస్ నాయకులు శాంతి యుతంగా సభలో నిరసన తెలియచేస్తే నాయకుల మీద దాడి చేయడం మాదిగ సమాజం మొత్తం ఖండించడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే బేషరతుగా క్షేమాపన చెప్పి, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్ సి ల వర్గీకరణ కి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ రిలే నిరాహారదీక్షలు ఆగష్టు 12వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రామం లో ఏం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సుదిళ్ళ మల్లేష్ మాదిగ, మంచిర్యాల నియోజకవర్గ కోఆర్డినేటర్ మంతెన మల్లేష్ మాదిగ, మంచిర్యాల నియోజకవర్గ కన్వీనర్ చుంచు శంకర్ వర్మ, జిల్లా నాయకులు గద్దల బానయ్య మాదిగ మాజీ టౌన్ ప్రెసిడెంట్ చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, రెల్లి సంఘం నాయకులు గుడెపు సింహాచలం, మెతె పోశం, జిల్లాపెల్లి సుగుణకర్ మాదిగ, చెన్నూరు విష్ణు మాదిగ,బోస్, అయిల్ల గణేష్ మాదిగ, జిలకర శంకర్ మాదిగ, పారునంది రమేష్ చంద్ర,గౌతమ్, సంతోష్, బానేష్, రాకేష్,రామచంద్రం, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి

**..పి. ఆశన్న సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు..**



మంచిర్యాల బ్యూరో, జులై31, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా లో వరద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని..పి. ఆశన్న సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం కనిగరపు అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో అతిభారీ వర్షాలు , వరదలు ఎక్కువ రావడంతో ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో జన్నారం నుండి మొదలుకొని వేమనపల్లి గోదావరికి ఇరువైపుల ఉన్న గ్రామాలను బ్యాక్ వాటర్ వరద ముంచేత్తిందని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, రాం నగర్, ఎల్ఐసి కాలనీ , ఇతర కాలనీలు అన్ని కూడా వరదలో నీటిలో మునిగిపోయాయని తెలిపారు. ఈ వరదల్లో ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం బాధ్యత రహిత్యంగా వ్యవరించిందని మండిపడ్డారు. అదేవిధంగా వరదలో సర్వం కోల్పోయి బాలాజీ నగర్ కి చెందిన ఒక మహిళా తన ఇంటి వద్ద ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరు సుమారు 1 లక్ష రూపాయల నుండి 10 లక్షల వరకు నష్టపోయారని, నష్ట పోయిన ప్రజలకు న్యాయం చేయవల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు , ఎంపీ, స్థానిక జిల్లా కలెక్టర్ మొక్కుబడిగా సందర్శించారని విమర్శించారు. నష్ట పోయిన వారి నుండి దరఖాస్తులు తీసుకున్నారు కానీ రోజులు గడిచిన ప్రభుత్వం ఒక్కరికి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. అదే విదంగా జిల్లాలో ఆదివాసీ గిరిజనులపై అటవిశాఖ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించి , పోడు భూములకు పట్టాలివ్వాలని ,అర్హులైన పేద వారికి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే అప్పగించారని కోరారు. ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా నేరుగా జిల్లా కలెక్టర్ దరఖాస్తులను పరిశీలించి ప్రతి ఒక్కరికి దళిత బందు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, అశోక్, దాసరి రాజేశ్వరి, ఎర్మ పున్నం జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి



ఆసిఫాబాద్ జిల్లా జులై31(ప్రజాపాలన, ప్రతినిధి) : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ మోడల్ టెస్ట్ ను జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ మోడల్ టెస్ట్ కు ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సైలు రమేష్, గంగన్న లు హాజరై టెస్ట్ ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోటీ పడాలని, చెడు దారుల్లో వెళ్లకుండా మంచి దారిలో నడవాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిర్వహిస్తున్న మోడల్ టెస్ట్ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ మోడల్ టెస్ట్ కు ఇతర ప్రజాసంఘాల నాయకులు టీఎస్ యుటిఎఫ్, జిల్లా కార్యదర్శి ఇందూ రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ లు మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక లాంటి వారిని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఐక్యమత్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980లో ఏర్పడి యువజన సమస్యలపై పోరాటాలు చేస్తూ ఉద్యోగ ఉపాధి అందించాలని నిత్యం నిరుద్యోగ సమస్యపై పోరాటాలు నిర్వహిస్తూ పోటీ పరీక్షలు కూడా నిర్వహిస్తుందని అన్నారు. మోడల్ టెస్ట్ కేబీ జిల్లా కేంద్రంలో 149 మంది నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకున్నారని, భవిష్యత్తులో నిర్వహించే పోటీపరీక్షలకు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 01, ఆగష్టు 2022

## బిఎస్ఎన్ఎల్‌కు సాయం బూటకం!

టెలి కమ్యూనికేషన్ రంగంలో, సాంకేతికంగా మార్పులు చాలా వేగంగా చోటు చేసుకుంటున్నాయి. బిఎస్ఎన్ఎల్ సకాలంలో తన సాంకేతికతను ఆధునీకరించుకోపోతే ప్రైవేటు టెలికం కంపెనీలతో పోటీ పడడం కష్టం కాగలదు. అన్ని ప్రైవేటు టెలికం కంపెనీలు తమ 5జి సేవలను ప్రారంభించేందుకు సిద్ధంగా వున్నాయి. అయితే, బుధవారం ప్రకటించిన రెండవ పునరుద్ధరణ ప్యాకేజీలోనైనా బిఎస్ఎన్ఎల్ 5జి సేవలను ప్రారంభించడం గురించి కనీసం ప్రస్తావించకపోవడం చాలా నిరాశకు గురి చేసింది. బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం బుధవారం రెండో ప్యాకేజీని ప్రకటించింది. ఇందుకోసం రూ. 1.64 లక్షల కోట్లను ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. అయితే నిన్న ప్రకటించిన ఈ పునరుద్ధరణ ప్యాకేజీలో ముఖ్యమైన అంశమేమంటే, బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయించడం. ఇందుకుగాను రూ. 44,993 కోట్లను ప్రభుత్వం కేటాయించనుంది. అయితే 2019 అక్టోబరు 23న ప్రకటించిన మొదటి పునరుద్ధరణ ప్యాకేజీలో బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్ కోసం రూ. 23,814 కోట్లు కేటాయిస్తామని పేర్కొంది. తిరిగి 2022 ఫిబ్రవరిలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగం చేస్తూ, బిఎస్ఎన్ఎల్ సాంకేతికత ఆధునీకరణ కోసం రూ. 44 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు రెండవ పునరుద్ధరణ ప్యాకేజీలో బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్ కోసం రూ. 44,933 కోట్లను ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇవన్నీ మనం కలుపుకున్నట్లైతే, బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్ కోసం ఈ ప్రభుత్వం చేసిన కేటాయింపులు లేదా ప్రకటనల మొత్తం ఏకంగా రూ. 1,12,807 కోట్లు అవుతోంది. ప్రభుత్వం ఇలా పదే పదే చేస్తున్న ప్రకటనలతో, ఈ దేశ ప్రజలకు తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళుతున్నాయి. బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ కోసం ఈ దేశ ప్రజలు చెల్లించిన పన్ను మొత్తాలను పెద్ద మొత్తంలో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటువంటి తప్పుడు సంకేతాలను ప్రభుత్వం ఎందుకు పంపిస్తోంది? ఇది మేం అర్థం చేసుకోలేకపోతున్నాం. వాస్తవానికి, బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయించడం కోసం ప్రజలు చెల్లించే పన్ను మొత్తాల నుండి ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు, ఖర్చు చేయాలని కూడా అనుకోవడం లేదు. ప్రకృతిలో స్పెక్ట్రమ్ అపారంగా అందుబాటులో వుంది. అందులో కొంత భాగాన్ని మాత్రమే ప్రభుత్వం, బిఎస్ఎన్ఎల్‌కు కేటాయిస్తోంది. అందుకుగానూ ఎవరికీ ఏ డబ్బును కూడా చెల్లించడం లేదు. 2019 అక్టోబరు 23న ప్రభుత్వం ప్రకటించిన మొదటి పునరుద్ధరణ ప్యాకేజీ ఇంకా కాగితాలకే పరిమితమైంది. అయితే ఈ మొదటి ప్యాకేజీ ప్రకారం ప్రభుత్వం చేసిందేమిటంటే, విఆర్ఎస్ ద్వారా దాదాపు 80 వేల మంది ఉద్యోగులను తొలగించడమే. 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తామని చేసిన ప్రకటన కూడా ఇంకా కాగితాలపైనే వుంది. ఈ కారణంగానే 4జి స్పెక్ట్రమ్‌ను బిఎస్ఎన్ఎల్ ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం అనుమతించలేదు. 4జి సేవలను ప్రారంభించకుండా బిఎస్ఎన్ఎల్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం రెండు పెద్ద అవాంతరాలను సృష్టించింది. అందులో మొదటి అవాంతరం–బిఎస్ఎన్ఎల్‌కి ప్రస్తుతమున్న పరికరాల ఆధునీకరణకు అనుమతిని నిరాకరించడం. బిఎస్ఎన్ఎల్‌కి దాదాపు 50 వేల బిటిఎస్‌లు వున్నాయి. వాటిని సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ ద్వారానే 4జి బిటిఎస్‌లుగా మార్చగలం. కానీ, ప్రభుత్వం ఇందుకు అనుమతిని నిరాకరిస్తూ వస్తోంది. ఈ ఆధునీకరణను అనుమతించినట్లైతే, కనీసం రెండేళ్ళ క్రితమే బిఎస్ఎన్ఎల్ కూడా దేశవ్యాప్తంగా 4జి సేవలను ప్రారంభించగలిగి వుండేది. ఇక ప్రభుత్వం సృష్టించిన రెండో అవాంతరం–అంతర్జాతీయ వెండర్ల ద్వారా తమకు కావాల్సిన 4జి పరికరాలను సమకూర్చుకోవడానికి బిఎస్ఎన్ఎల్‌కు అనుమతిని ఇవ్వకపోవడం. ఎయిర్‌టెల్, రిలయన్స్, జియో, వొడాఫోన్ ఐడియా వంటి ఇతర ప్రైవేటు టెలికం ఆపరేటర్లు సమకూర్చుకున్నట్లుగా బిఎస్ఎన్ఎల్‌కు ఆ అవకాశం లేకుండా పోయింది. 2020 మార్చిలో, 50 వేల 4జి బిటిఎస్‌లను సమకూర్చుకోవడానికి బిఎస్ఎన్ఎల్ టెండరును వేసింది. అయితే, ఈ టెండరును రద్దు చేసుకునేలా ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌పై ఒత్తిడి తెచ్చింది. కేవలం భారతదేశ వెండర్ల ద్వారానే బిఎస్ఎన్ఎల్ తన 4జి పరికరాలను సమకూర్చుకోవాలని ఆదేశించింది. అంతేకానీ అంతర్జాతీయ వెండర్ల ద్వారా సమకూర్చుకోరాదని స్పష్టం చేసింది. ఇప్పుడు బిఎస్ఎన్ఎల్‌కు 4జి పరికరాలను సరఫరా చేసేందుకు టిసిఎస్‌ను గుర్తించారు. కానీ, బిఎస్ఎన్ఎల్‌కు 4జి పరికరాలను సమకూర్చేందుకు అవసరమైన సాంకేతికత తమకుందని ఈనాటి వరకు టిసిఎస్ రుజువు చేసుకోలేకపోయింది. ఈనాడు, అన్ని ప్రైవేటు టెలికం కంపెనీలు తమ 5జి సేవలను ప్రారంభించేందుకు గానూ, ఇప్పటికే నొకియా, ఎరిక్సన్, శామ్‌సంగ్ వంటి అంతర్జాతీయ వెండర్లనుండి తమ పరికరాలను సమకూర్చుకోవడానికి చర్యలను తీసుకుంటున్నాయి. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బిఎస్ఎన్ఎల్‌కు సమాన అవకాశాలు కల్పించేందుకు తిరస్కరించి, 4జి సేవలను ప్రారంభించకుండా అడ్డుకుంది. టెలికమ్యూనికేషన్ రంగంలో, సాంకేతికంగా మార్పులు చాలా వేగంగా చోటు చేసుకుంటున్నాయి. బిఎస్ఎన్ఎల్ సకాలంలో తన సాంకేతికతను ఆధునీకరించుకోపోతే ప్రైవేటు టెలికం కంపెనీలతో పోటీ పడడం కష్టం కాగలదు. అన్ని ప్రైవేటు టెలికం కంపెనీలు తమ 5జి సేవలను ప్రారంభిం చేందుకు సిద్ధంగా వున్నాయి. అయితే, బుధవారం ప్రకటించిన రెండవ పునరుద్ధరణ ప్యాకేజీలోనైనా బిఎస్ఎన్ఎల్ 5జి సేవలను ప్రారంభించడం గురించి కనీసం ప్రస్తావించకపోవడం చాలా నిరాశకు గురి చేసింది. నాలుగేళ్ళ కాలంలో, బిఎస్ఎన్ఎల్‌కు పెట్టుబడి వ్యయం కింద ప్రభుత్వం రూ. 22,471 కోట్లను చెల్లిస్తుందని పునరుద్ధరణ ప్యాకేజీలో పేర్కొన్నారు. కానీ ఇక్కడ ఇందుకు సంబంధించి ఒక విషయం చెప్పాల్సి వుంది. ప్రభుత్వమే, బిఎస్ఎన్ఎల్‌కు రూ. 38,540 కోట్లను తిరిగి చెల్లించాల్సి వుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పట్టికలో ఇవ్వబడ్డాయి. ఈ మొత్తాన్ని బిఎస్ఎన్ఎల్‌కి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ, బిఎస్ఎన్ఎల్ యూనియన్లు, సమాఖ్యలు ఇప్పటికే అనేక ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించాయి. ఆ రకంగా, ఈ రెండో పునరుద్ధరణ ప్యాకేజీ ద్వారా వచ్చే రూ. 22,471 కోట్లు ప్రభుత్వం, బిఎస్ఎన్ఎల్‌కు చెల్లించాల్సిన బకాయిల కన్నా చాలా తక్కువ. ఏటికేడాది, 'పెన్షన్ కంట్రిబ్యూషన్' చెల్లింపుల పేరుతో బిఎస్ఎన్ఎల్ నుండి ప్రభుత్వం అదనపు మొత్తాలను దోచుకుంటూనే వుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. దీనివల్ల బిఎస్ఎన్ఎల్ ఆర్థిక స్థితిగతులు ప్రభావితమవుతున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డిఓటి) నుండి బిఎస్ఎన్ఎల్ లోకి తీసుకోబడిన ఉద్యోగులు ప్రభుత్వ పెన్షన్‌కు అర్హులు. అందుకోసం బిఎస్ఎన్ఎల్ ప్రతి ఏటా ప్రభుత్వానికి పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను చెల్లించాల్సి వుంటుంది. ఈ పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల గరిష్ట వేతన స్కేలుపై లెక్కిస్తున్నారు. అదే మిగిలిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో అయితే, వాస్తవిక మౌలిక వేతనంపై పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను లెక్కిస్తున్నారు. పెన్షన్ కంట్రిబ్యూషన్ పేరుతో బిఎస్ఎన్ఎల్ నుండి దోచుకుంటున్న ఈ అదనపు మొత్తాలను వెంటనే నిలుపు చేయాలని యూనియన్లు, సమాఖ్యలు నిరంతరాయంగా డిమాండ్ చేస్తూనే వున్నాయి. అధికంగా వసూలు చేసిన మొత్తాలను వెంటనే బిఎస్ఎన్ఎల్‌కి తిరిగి చెల్లించాలని కోరుతున్నాయి. కానీ, దీని గురించి పునరుద్ధరణ ప్యాకేజీలో ప్రస్తావనే లేదు.

## అభివృద్ధి జరిగినా, అంటరానితనమే!




స్వాతంత్ర్యం సంపాదించుకొని 75 వసంతాలు అవుతున్నది. అమృతోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం. ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు అటు జాతీయస్థాయిలో, ఇటు రాష్ట్రాల స్థాయిలో దళిత కులాల అభివృద్ధి కోసం, విద్యా ఉద్యోగరంగాలలోనే కాకుండా, బహుముఖాల అభివృద్ధి కోసం ఎన్నో పథక రచనలు చేశాయి, అమలు చేశాయి. అంబేడ్కర్ దూరదృష్టితో చేసిన సమరం కారణంగా షెడ్యూలు కులాలకు విద్యా ఉద్యోగాలలో, వివిధ జీవన రంగాలలో రిజర్వేషన్ లభించింది. రాజకీయ అధికారం కోసం చట్టసభలలో వారి ప్రాతినిధ్యం ఉండేలాగా పార్లమెంటులోను, శాసనసభలలోను నియోజకవర్గాలు రిజర్వు అయినాయి. ఫలితంగా దళిత కులాల వారికి, కనీసం వారిలో ప్రముఖమైన కులాల వారికి విద్యా ఉద్యోగాలలో మంచి అవకాశాలు లభించాయి. విద్యావంతుల సంఖ్య, ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఈ 75 సంవత్సరాలలో బాగా పెరిగింది. అభివృద్ధి జరిగింది, సామాజిక పరిణామమూ జరిగింది. నేను రెండు సంవత్సరాల క్రితం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు వారి దళిత్ అండ్ ఆదివాసీ స్టడీస్ కోసం The Madigas of Telangana, A Study of Socio-Cultural Transformation అంశంపై ఓ పరిశోధన చేశాను. నాతో ఐదుగురు పరిశోధన సహాయకులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పది పాతజిల్లాలలో, ఒక్కో జిల్లానుంచి పది పన్నెండు గ్రామాలను తీసుకొని, అక్కడి మాదిగ గూడేలలో పరిస్థితులను అధ్యయనం చేశాం. గమనించిన దాని ప్రకారం, నేడు దళిత కులాలలో ప్రధాన సమస్య నిరుద్యోగం. డిగ్రీ చదువుకున్న వారు కూడా కూలి పనులకు పోయే స్థితి. కానీ, దళితుల దైనందిన జీవనస్థితి బాగా మెరుగైంది. ప్రతి గూడేం ఓ కాలనీగా సిమెంటు రోడ్లు, పక్కా ఇండ్లు, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం వచ్చాయి. దైనందిన జీవనంలో ప్రమాణాలు బాగా పెరిగాయి. 50 ఏండ్ల నాటి మాదిగ గూడేలు, మాలపల్లెలలతో పోలిస్తే నేటి కాలనీలలో అభివృద్ధి కనిపిస్తూ ఉంది. అంతేకాదు, దళితుల సామాజిక జీవనంలో, గ్రామ జీవితంలో కూడా మంచి పరిణామాలు వచ్చాయి. గ్రామాలలోని ఆయా కులాలకు, గూడేలలోని దళితులకు మధ్య సంబంధాలు పెరిగాయి. గూడెంలో పెళ్ళి జరిగితే ఊరి వారికి శుభలేఖలు ఇచ్చి పెండ్లిండ్లకు పిలవడాలు, వూరిలో పెండ్లి జరిగితే దళిత కులాలవారిని పిలవడం, అక్కడా ఇక్కడా సహపంక్తి భోజనాలు జరుగుతున్నాయి. దళితకులాలలో పెండ్లి జరిగితే బ్రాహ్మణ పూజారి వెళ్ళి పెండ్లిళ్ళు చేసి అక్కడ ప్రసాదం ఆరగిస్తున్నాడు, భోజనం చేస్తున్నాడు. ఈ విషయాన్ని అటు గూడేలలోని వారు, ఇటు గ్రామాలలోని వారు మాకు చెప్పారు. ఈ పరిణామాలు మేలి మలుపేనని ఒప్పుకోవాలి. అయితే అంటరానితనం అవశేషాలు అక్కడక్కడ కనిపించినందున అది పూర్తిగా పోయిందని చెప్పలేం. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో బాగా వెనుకబడిన గూడేలున్నాయి. అక్కడ జోగిని అవశేషాలు కనిపించాయి. కాని మొత్తంమీద జరిగిన సామాజిక వికాసం తక్కువ కాదు. వార్తలలో, మాధ్యమాలలో ఈ మంచి పరిణామాలు, అభివృద్ధి కనిపించవు, వినిపించవు. ఎప్పుడైనా దళితులపై జరిగిన దాష్టీకాలే ముందుకు వస్తాయి. అభివృద్ధి గణనీయంగానే ఉన్నందున, భవిష్యత్ పథకాల రచన గురించి, ఇతర పరిణామాల గురించి ఇప్పుడు విశ్లేషించుకోవలసిన అవసరం ఉంది. ఈ 75 ఏండ్లలో జరిగిన దళిత అభివృద్ధి Inclusive గా ఉందా Exclusiveగా ఉందా ఆలోచించాలి. ఉమ్మడి రాష్ట్రంలో స్వాతంత్ర్యానంతరం పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాల విద్యార్థుల కోసం వందల హాస్టళ్ళు కట్టారు. ఈ హాస్టళ్ళు ఎస్సీ విద్యార్థులకు, ఎస్టీ విద్యార్థులకు, బీసీ విద్యార్థులకు వేరువేరుగా ఏర్పాటు చేశారు. ఇప్పటికీ అదే సంప్రదాయం కొనసాగుతోంది. ఎన్టీరామారావు ప్రారంభించిన గురుకుల పాఠశాలలు నేటికీ విజయవంతంగా నడుస్తూ, మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. ఒక్క తెలంగాణలోనే 981 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దాదాపు ఇదే సంఖ్యలో ఉన్నాయి. వీటిలో చాలా పాఠశాలలు తర్వాత జూనియర్ కళాశాల స్థాయికి పెరిగాయి. కానీ ఇవి కూడా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ గురుకుల పాఠశాలలుగానే ఉన్నాయి. అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే గురుకుల పాఠశాలగా ఇవి రూపొందలేదు. ఇలా హాస్టళ్ళు, పాఠశాలలు, కళాశాలలు వేర్వేరుగా ఉండటం వల్ల సామాజిక సమానత్వం ఏ విధంగా సాధ్యపడుతుంది? ఎస్సీ హాస్టల్ గురించో, ఎస్సీ గురుకులం గురించో ఎవరు ఆలోచించినా, మాట్లాడినా మాదిగ, మాల లేదా మరో దళిత కులం అని గుర్తుకువచ్చే పరిస్థితి. ఇది మాదిగలను మాలలను ప్రధాన సమాజంలో కలిపేలాగా ఉందా లేక వారిని ఇంకా వేరుగానే ఉంచి దళిత ముద్ర కొనసాగించేలాగా ఉందా? నాకు గుర్తున్నంత వరకు, ఐదుదశాబ్దాల క్రితం మొదటి ఎస్సీ కాలనీ ఖమ్మం జిల్లా మీనవోలు గ్రామంలో ఏర్పడింది. పంచరత్న పురి అని పేరు పెట్టి దానిని ఊరికి దూరంగా కట్టారు. నాటి నుండి నేటి వరకూ మాల, మాదిగ వంటి కులాలవారికి కట్టే ఇండ్లు అన్నీ వూరికి దూరంగా ప్రత్యేక కాలనీలుగానే కడుతున్నారు. పేదలకు గృహనిర్మాణాలు చేపట్టేటప్పుడు దళితులు అందరితో కలిసిపోయే రీతిలో పాలకులు పథకరచన చేయడంలేదు. మళ్ళీ సరికొత్త మాదిగ గూడేలు, మాల పల్లెలు సృష్టిస్తున్నారు తప్ప, వారు గ్రామంతో కలిసిపోయి, అన్ని కులాలతో సమానమైన సామాజిక స్థాయి తెచ్చే ప్రయత్నం చేయడంలేదు. గృహనిర్మాణాలు చూసినా, హాస్టళ్ళు, పాఠశాలలు, కళాశాలలు చూసినా ఇదే అర్థమవుతున్నది. ఈ పథకాలు దళితులు శాశ్వతంగా ఊరికీ, ఇతర కులాలకు దూరంగా ఉండే స్థితిని కొనసాగిస్తాయి తప్ప, వారిని మిగతావారితో కలిపేలాగా చేసి వివక్షను శాశ్వతంగా నిర్మూలించే రీతిలో లేవు. ప్రస్తుత అభివృద్ధి విధానం దళితులను ఇంకా దూరంపెట్టేదిగానే ఉండటం సరికాదు. చట్టబద్ధమైన రిజర్వేషన్ కొనసాగిస్తూనే, పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ళు అన్నింటిలో అందరికీ ప్రవేశం కల్పించి అందరూ సమానమే అనే భావన పాదుకొలిపేలా చేయవలసిన పథకాలు దళిత కులాలను సమాజంనుండి వేరుచేసేవిగా తయారయ్యాయి. ఈ విధానం, ఆ ఆలోచనాధోరణి కచ్చితంగా మారాలి. ఎన్నికల ప్రక్రియ అత్యంత ఖరీదైనదిగా తయారైన నేపథ్యంలో, దళిత కులాలవారు రాష్ట్రస్థాయిలో కానీ, దేశస్థాయిలో కానీ తమకంటూ ఓ పార్టీ పెట్టుకొని గెలిచి రాజ్యాధికారాన్ని సాధించగలిగే పరిస్థితి లేదు. దళితులు ఆధిపత్యకులాల వారి పార్టీలలోనే చేరవలసిన పరిస్థితి ఉంది. ఈ కారణంగానే, ప్రతి పార్టీలో ఎస్సీ సెల్‌లు ఏర్పడ్డాయి. ఒక పార్టీ పాలనలో దళితులకు అన్యాయం జరిగినా, ఓ దాష్టీకం జరిగినా అ ప్రభుత్వంలోని దళిత నాయకులు ఖండించలేని, విమర్శించలేని స్థితి. అంబేద్కర్ ఆశించిన దళిత రాజ్యాధికారం నేటికీ ప్రశ్నార్థకమే. స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంలో, ఒకసారి వెనక్కు తిరిగి చూస్తే దళితుల అభివృద్ధికోసం ఉద్దేశించిన పథకాలు వారిని సమాజంలో కలుపుకొనిపోయి దళిత సమస్యను అంతం చేసే దిశగా కాక, వారిని ప్రతీ దశలోనూ, ప్రతీ చోటా వేరుపెడుతూ ఇంకా దశాబ్దాల పాటు వివక్షను కొనసాగించేలాగా ఉన్నాయి. జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ భవిష్యత్తులో ప్రభుత్వాలు రచించే పథకాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే సమసమాజాన్ని సాధించే దిశగా అడుగుపడుతుంది.

## విధాన చికిత్సతోనే ఆర్థికారోగ్యం

అంతర్జాతీయ విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో రూపాయి వేగంగా పతనమవుతోంది. డాలర్‌ను కొనుగోలు చేయాలంటే మరిన్ని రూపాయలు వెచ్చించాలి. విలువ తగ్గిన కరెన్సీ వల్ల దిగుమతులు మరింత ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారిపోతాయి. భారత్ తన ఇంధన అవసరాల్లో 85 శాతం దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. రూపాయి విలువ పతనం మన అంతర్జాతీయ వాణిజ్యాన్ని దెబ్బతీస్తుంది. ద్రవ్యోల్బణం మరింతగా పెరిగిపోతుంది. పరిశ్రమ లాభదాయికతను అడ్డుకుంటుంది. జీవన వ్యయాన్ని పెంచుతుంది. వీటన్నింటి కారణంగా విదేశీ రుణాలపై వడ్డీ చెల్లింపులు అధికమవుతాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గిపోతాయి. రిజర్వ్ బ్యాంక్ విధానపరమైన జోక్యం ద్వారా కేంద్రప్రభుత్వం రూపాయి పతనాన్ని అడ్డుకోవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి మారక విలువ ఇటీవలి సంవత్సరాల్లో దిగజారిపోతూ వచ్చింది. దీంతో ఆర్థికవ్యవస్థ, అంతర్జాతీయ నగదు బదిలీలు ప్రభావితం అయ్యాయి. డాలర్‌తో పోలిస్తే భారతీయ కరెన్సీ సాపేక్షిక బలం ఈ సంవత్సరం 5.9 శాతానికి పడిపోయింది. దీంతో అంతర్జాతీయ విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో రూపాయి బలం వేగంగా పతనమవుతూ వస్తోంది. అంటే డాలర్‌ను కొనుగోలు చేయాలంటే మరిన్ని రూపాయలు వెచ్చించాలన్నమాట. రూపాయి విలువ పతనమవుతున్నదంటే, స్థూల ఆర్థిక ప్రాథమిక సూత్రాల బలహీనతకు అది సంకేతం. స్థూల ఆర్థిక చరాంకాల్లో వడ్డీ రేటు, అంతర్జాతీయ వాణిజ్యం, ద్రవ్యోల్బణం, ప్రభుత్వ రుణం, నిరుద్యోగిత, మదుపు అనేవి ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యానికి సూచికలు. ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ చాలినన్ని చర్యలు చేపట్టకపోవడం... రూపాయి పతనం సహా, స్థూల ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక అంశాలు దిగ జారడాన్ని అనుమతించినట్టయింది. రూపాయి పతనమవుతున్న రేటు సమీప భవిష్యత్తులో భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రమాదాలను ఎదుర్కొనబోతోందన్న సంకేతాలను వెలువరిస్తోంది. మారకపు రేటు అస్థిరత్వం అంతర్జాతీయ, దేశీయ ఆర్థిక పరిణామాలతో నేరుగా ప్రభావితం అవుతుంది. అంతర్జాతీయంగా చూస్తే, చుక్కలనంటిన చమురు ధరలు, చమురు దిగుమతులపై భారతదేశం అత్యధికంగా ఆధారపడటం అనేవి స్వేచ్ఛాయుతంగా చలించే మారకపు రేటు వ్యవస్థలో రూపాయి విలువను తీవ్రంగా ప్రభావితం చేశాయి. విలువ తగ్గిపోయిన భారతీయ కరెన్సీ వల్ల దిగుమతులు మరింత ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారిపోయాయి. భారత్ తన ఇంధన అవసరాల్లో 85 శాతం మేరకు ముడి చమురు దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. ప్రపంచంలోనే చమురును అధికంగా దిగుమతి చేసుకుంటున్న మూడో దేశం భారత్. ఏటా 212.2 మిలియన్ టన్నుల ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంటోంది. 2021–22లో ఈ దిగుమతులు విలువ 119 బిలియన్ డాలర్లు. బ్రెంట్ ఆయిల్ ధర బ్యారెల్ 110 డాలర్లకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు అమ్మకాలు డాలర్లలోనే జరుగుతున్నాయి కనుక డాలర్‌కు డిమాండ్ కూడా పెరుగుతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది మన ఎగుమతులకు సాయం చేసినప్పటికీ, దిగుమతులపై అధికంగా ఆధారపడటం కారణంగా భారత్ దెబ్బతింటోంది. దేశీయంగా చూస్తే, భారత్ ఇప్పటికే 9.6 బిలియన్ డాలర్లతో రికార్డు స్థాయిలో కరెంట్ అకౌంట్ లోటు సమస్యను ఎదుర్కొంటోంది. ఇది దేశ స్థూలదేశీయోత్పత్తిలో 1.3 శాతానికి సమానం. రూపాయి బలహీనపడుతుండటంతో కరెంట్ అకౌంట్ లోటు మరింతగా పెరగవచ్చు. పైగా, జీడీపీలో 6.4 శాతం అధిక ద్రవ్యలోటు వల్ల 2022–23 సంవత్సరంలో భారత విదేశీ రుణం రూ. 1,52,17,910 కోట్లకు పెరుగుతుందని అంచనా. దీంతో 9.41 లక్షల కోట్ల మేరకు అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. లేదా ఇది మొత్తం రెవెన్యూ వ్యయంలో 29 శాతం. రూపాయి విలువ పతనం కావడం అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. పైగా, ద్రవ్యోల్బణం అత్యధికంగా 7 శాతానికి చేరడం, విదేశీ సంస్థాగత మదుపుదారులు 2022లో 28.4 బిలియన్ డాలర్ల విదేశీ నిధులను ఉపసంహరించుకోవడం కూడా డాలర్ మారక రూపాయి క్షీణించడానికి దారి తీసింది. ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోవడం వల్ల తాము పెట్టిన పెట్టుబడులకు తక్కువ రాబడులు రావడం లేదా లాభ దాయకత తగ్గిపోవడంతో పెట్టుబడుల ఉపసంహరణ వేగం పుంజు కుంది. లాభాలను ఆశించడంతోపాటు, తాము పెట్టుబడులను పెట్టా లంటే స్థిరమైన, నిలకడైన స్థూల ఆర్థిక వ్యవస్థ ఉండాలని విదేశీ సంస్థాగత మదుపుదారులు కోరుకుంటారు. మరోవైపున రూపాయి కొనుగోలు శక్తి బలహీనపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో దిగుమతుల ఖర్చులు అత్యధికంగా పెరిగి పోయాయి. అధిక ద్రవ్యోల్బణం రేటు రూపాయి విలువను దిగజార్చి వేసింది. అంటే జీవనవ్యయం పెరిగిపోయిందని అర్థం. దీని ఫలి తంగా ఉత్పత్తి ఖర్చులు, జీవన వ్యయం పెరిగి, పరిశ్రమలు, మదుపుదారులు లాభాలు సాధించే అవకాశం హరించుకుపోయింది. అంతర్జాతీయ విదేశీ మారక మార్కెట్‌లోని 'హాట్ కరెన్సీ'తో పోలిస్తే ఒక దేశం కరెన్సీ విలువ పెరగడాన్ని బట్టే ఆ దేశ ఆర్థిక శక్తి నిర్ణయించబడుతుందని ఇది సూచిస్తుంది. 2025 నాటికి 5 లక్షల కోట్ల డాలర్ల విలువైన ఆర్థికవ్యవస్థగా మారాలని భారత్ ఆకాంక్షిస్తోంది.

# సిపిఐ పార్టీ మండల ల నూతనంగా కార్యదర్శుల ఎన్నిక

### రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య






ఇబ్రహీంపట్నం జూలై తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నియోజకవర్గ మండలాల వారిగా నూతన కమిటీలు ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో సిపిఐ పార్టీని మరింత బలపరిచే విధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీని మరింత ప్రతిష్ట చేసే విధంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించే చూడాలని కార్యకర్తలకు సూచించారు. పేద ప్రజలు నిత్యం కష్టాలను ఎదుర్కొంటున్న సందర్భంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలకు రేషన్ కార్డుల కోసం వృద్ధాప్య పింఛన్ వ్యవసాయ కార్మిక సంఘం సమస్యలు అనేకమైన సమస్యలు తీసుకొని ప్రజలకు అనుగుణంగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను పీడిస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితి మరో పక్క దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట పలికిన కేసీఆర్ దొంగల వివరిస్తున్నారని అదే కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్లను ఉద్యోగాలు కల్పిస్తారని అసెంబ్లీలో తెలిపారు. ఇంతవరకు ఉద్యోగాలు ఇవ్వలేని పరిస్థితి మరో పక్క వీఆర్ఏలు నిరవధిక సమ్మెలు చేస్తా ఉంటే వారికి ఇచ్చే స్కేలు అందివలేని పరిస్థితి ఈ టీఆర్ఎస్ ప్రభుత్వానిది దళిత బంధు రైతు బంధు అని ప్రజలను మభ్యపెడుతూ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునే విధంగా చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నాడు బలహీన వర్గాలకు 60 గజాలు ఇస్తారని ఒకపక్క వాళ్ళు చెపితే అది కాదు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని కోతల కోశారు. కెసిఆర్ ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పుల మయంలో కూర్కపోయే విధంగా చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిత్యం వాడుకునే గ్యాస్ ధరలు బిజెపి ప్రభుత్వం రేట్లు పెంచి ప్రజలకు బెంబేలెత్తిస్తున్నదని కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పా వులు కదుపుతున్నాయని ఇక వీళ్ళు ఆటలు సాగవు అంటూ వీరికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు గమనిస్తున్నారు. ఇక తిరగబడి రోజులు వస్తున్నాయని రేపు రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వామపక్ష పార్టీలను ఏకం చేసి విధంగా చూడాలని ఇబ్రహీంపట్నం సీటు కైవసం చేసుకునే విధంగా చూడాలని కార్యకర్తలకు చూపించారు. ఆగస్టు 2 తారీఖున షాద్ నగర్ జిల్లా మహాసభలు జరుగుతాయని రాష్ట్ర నాయకులు తెలియజేశారు అదే కాకుండా రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 4 ,7 తేదీలలో శంషాబాద్ లో దాదాపుగా 30 వేల మందితో జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మండలాల వారీగా నూతనంగా సిపిఐ పార్టీ కమిటీలు ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు కావలి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శీవరాల లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి యాదయ్య, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రాములు గౌడ్, జిల్లా నాయకులు హల్లిముద్దీన్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పోచమోని నీలమ్మ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శిగా పూల యాదయ్య, మంచాల మండల కార్యదర్శి బాల్రాజ్, యాచారం మండల కార్యదర్శి మస్కు సంజీవ, మండల సహకార దర్శి విజయ్ కుమార్,. మండల కార్యవర్గ సభ్యులు బండ నరసింహా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల, జూలై, 31 ( ప్రజాపాలన ప్రతినిధి): పావని కంటి ఆసుపత్రి లో అపి, రోటరీ క్లబ్ సహకారం తో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 23 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని ఇంద్రియాల కన్నా కళ్ళు చాలా ప్రధానమైనవి అని, ఏ సమస్య ఉన్న ఆలస్యం చేయకుండా సంబంధిత వైద్యులను సంప్రదించాలి అని అన్నారు. ప్రపంచంలో నీ అంధత్వం లో భారత దేశంలో సగం మంది అందులు ఉన్నారు అని, తెలంగాణ రాష్ట్రం లో కూడా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అందులను గుర్తించి వారికి పరీక్షలు చేయించి అవసరమైన అద్దాలు అందజేశారు అని అన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి లో సైతం 4 గురు కంటి వైద్యులు ఉన్నారని, బీద, మధ్యతరగతి ప్రజలు వైద్య సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్య, వ్యవసాయం, న్యాయం పై ప్రత్యేక దృష్టి సారించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహాలత, మాకునూరి రాధిక, డా.విజయ్, నాయకులు, రాజీ రెడ్డి, ఆసుపత్రిసిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కూచిపూడి, నల్లమోతు..



తల్లాడ, జులై 31 (ప్రజాపాలన న్యూస్): లితల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిందు నరసయ్య కూతురు నిశ్చితార్థ వేడుక ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై కాబోయే వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీసీ సంక్షేమ సంఘం తల్లాడ మండల అధ్యక్షులు గోవిందు శ్రీనివాసరావు, స్థానికులు కోసూరి నాగార్జున్ రావు, పిన్ని హరీష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన తెలుగుదేశం పార్టీ




బోనకల్, జులై 31 ప్రజా పాలన ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న నిరసన దీక్షకు శనివారం బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండలాధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్మానం చేయటం జరిగిందని, కానీ తదనంతరం అధికారంలోకి వచ్చిన పార్టీలు ఎస్సీలను ఓటు బ్యాంకులుగానే వాడుకున్నారు తప్ప వర్గీకరణకు చట్టబద్ధత కల్పించలేదని, అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లుకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు పార్లమెంటరీ అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బంధం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఎల్పీ కువినతి



మధిర జూలై రూరల్31 ప్రజా పాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలకు సెల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క పలు అభివృద్ధి నిర్మాణం పరిశీలనలో భాగంగా మున్సిపాలిటీలో ఆదివారంనాడు ముందుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనిసిఎల్పీ కువినతి పత్రం స్థానిక ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పలు అభివృద్ధి నిర్మాణాల పరిశీలనలో భాగంగా మధిర మున్సిపాలిటీలోని పర్యటించారు . ఈ సందర్భంలో మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలపై భట్టి విక్రమార్క కి తమ యొక్క సమస్యలు పరిష్కరించాలని, మండలంలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ అందరికీ ప్రతి నెల ఒకటో తారీకున గ్రామ పంచాయతీ వర్కర్స్ కు జీతాల పడే విధంగా చర్యలు తీసుకోవాలి నిత్య అవసర ధరల పెరినందున గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి ప్రకారం 30% జీతం గ్రామపంచాయతీ నిధులు ఉండి ఇంపిచగలరుగ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు ప్రమాదవస్తు మరణిస్తే ఆ కుటుంబానికి20 లక్షల నష్టపరిహారం అందించాలి .మల్టీపర్పస్ వర్కర్స్ అందరికీ పిఎఫ్ మరియు ఇన్సూరెన్స్ కల్పించాలిఅలాగే గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ కి 18000 వేలు అమలు చేయాలి అని మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర యూనియన్ సభ్యులు అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఇల్లందులపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ చెరుకూరి కిషోర్ బాబును అనంతరం రెవెన్యూ విఆర్ఏలు సంస్థలపై తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని వారి తెలిపారు వారికి సంఘీభావంగా వారి సమస్యలపై పోరాడుతారని ఆయన తెలిపారు మున్సిపాలిటీలో మధిర చెరువు కట్టపై ట్యాంక్ బండ పనులను పరిశీలించిన భట్టి విక్రమార్క అనంతరం సమీకృత మార్కెట్ నిర్మాణంం పనులను పరిశీలించి తొందరగా పనులు వేగవంతం చేయాలని పలు సంబంధించిన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు దోర్నాల కృష్ణ రాజు పృథ్వి రాజు విక్రమ్ పాల్గొని వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ ధారా బాలరాజు చావా వేణు విజయ్ నవీన్ రెడ్డి కర్ణాటక రామారావు గోపి సామినేని రామనాథం వెంకటేశ్వర్ రెడ్డి చిలువేరు బుచ్చిరావు నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకం దిరిశాల




మధిర జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుడి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలోపోటీ పరీక్షలకు నమూనా పరీక్షలు నిర్వహించి యువాత్ని ప్రోత్సహించడంలో డివైఎఫ్ఐ ఎప్పుడు ముందుంటుందియుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రావిరాల లక్ష్మణరావుప్రభుత్వం నిర్వహించే కానిస్టేబుల్ పరీక్షకు దీటుగా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న నమూనా పరీక్షఎంఈఓ ప్రభాకర్డివైఎఫ్ఐ పోలీస్ కానిస్టేబుల్ నమూనా పరీక్షకు విశేష స్పందనడివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మోడల్ కానిస్టేబుల్ పరీక్షను మధిర టౌన్ లో తేళ్ళ వసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత హైస్కూల్లో లిప్రముఖ న్యాయవాది దిరిశల జగన్మోహనరావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రావిరాల లక్ష్మణరావు ఎంఈఓ ప్రభాకర్ పరీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న మోడల్ కానిస్టేబుల్ పరీక్ష అభ్యర్థులకు బాగా ఉపయోగపడుతుందని, ఈ పరీక్ష రాయడం ద్వారా అభ్యర్థులకు నమూనా అర్థమయి ప్రభుత్వం నిర్వహించే పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకోవచ్చని ఆయన అన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగ సాధించడం అంటే సమాజంలో శాంతి భద్రత పర్యవేక్షణ ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యతని, ఈరోజు ప్రజలు రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే దానికి కారణం పోలీస్ వ్యవస్థని ఆయన అన్నారు. అందుకే పోలీసులుగా వస్తున్న వాళ్లు సమాజ భద్రత కోసం, ప్రజల రక్షణ కోసం ఉండాలని అని పిలుపునిచ్చారుఅదేవిధంగా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న మోడల్ పరీక్ష ప్రభుత్వం నిర్వహించే మోడల్ పరీక్షలు గీటుగా ఉందని వారు అభినందించారు. డివైఎఫ్ఐ చేస్తున్న పోరాటాలు త్యాగాలు మరియు సందర్భంగా గుర్తు చేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్లి మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ కానిస్టేబుల్ పరీక్షకు విశేష ఆదరణ వచ్చిందని, మరియు అందరికీ విద్య అందరికీ ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్రం లో లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని అనేక పోరాటాలు నిర్వహించామని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి యువజన విధాన ప్రకటించాలని పోరాటం నిర్వహిస్తూ యువతకు తోడ్పటుగా నిస్తూన్నామన్నారు.ఈ నమూనా పరీక్షకు సహకరించిన వాళ్ళందరికీ, అతిథులుగా వచ్చిన వారందరికీ, పాల్గొన్న అభ్యర్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిడివైఎఫ్ఐ జిల్లా నాయకులు రామిశెటి సురేష్ రావులపాటి నాగరాజు, ఎస్ కే సైదులు, దివ్వల వీరాంజనేయులు, గద్దల ఆనంద్, సాహెబ్, గుర్వేష్, హేమంత్, సాయి, రమేష్, ఖాదర్అక్బర్లి ఇతరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు



బోనకల్, జులై 31 ప్రజా పాలన ప్రతినిధి: వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న దీక్ష కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కలించాలని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీ లను అమలు చేయాలని సీపీఐ జిల్లా సమితి తూము రోషన్ కుమార్ కోరారు. ఉద్యోగులపై సీఎం కేసీఆర్ సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, ఈశ్వరమ్మ ,తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామంలో శుభ కార్యానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు



మధిర జూలై రూరల్ 31 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆదివారం నాడు కాంగ్రెస్ నాయకులు శుభకార్యాలు కార్యానికి హాజరై చిలుకూరు గ్రామంలో ఇమ్మడి సాంబయ్య మనవడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిరంజీవిని దీవించి ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు చిలుకూరు గ్రామ సర్పంచ్ నిడమానూరి వంశీ సంధ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండ య్య గాంధీ పదం మండల అధ్యక్షులు బోడిపుడి గోపీనాథ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధారా బాలరాజు సేవాదళ్ మండల అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు మురళి గ్రామ కాంగ్రెస్ నాయకులు కుక్క మల్ల సునీల్ చాపలమడుగు జీవరత్నం తదితరు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి




మంచిర్యాల టౌన్, జూలై 31, ప్రజాపాలన: సిఐటియు ఆధ్వర్యంలో ఆగస్టు 3న ఛలో హైదరాబాద్, లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయలని జిల్లా కేంద్రం లో వాల్ పోస్టర్ ఆవిష్కరించరు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, కనీస వేతనాల పెంపుపై 5 రంగాలకు ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్స్ కు గెజిట్ ఇవ్వాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చేపట్టిన ఈ ధర్నా ను జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రవీందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, రాములు, శంకర్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో వరదల్లో చిక్కుకుని మండల వాసి మృతి



జన్నారం, జూలై 31, ప్రజాపాలన: గతవారం రోజులుగా దుబాయ్ లో కురుస్తున్న భారీ వర్షాలతో వచ్చిన వరదల్లో చిక్కుకుని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం , చింతగూడ గ్రామానికి చెందిన ఉప్పు లింగారెడ్డి (35)అనే వ్యక్తి మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు ఆదివారం తెలిపారు. రెండు నెలలు క్రితం బతుకు దెరువు కోసం దుబాయ్ కి వేల్లి అక్కడ కూలీ పని చేస్తున్నడు. ఈ క్రమంలో లింగారేడ్డి గత శుక్రవారం అక్కడ ప్రమాదవశాత్తూ వరదల్లో చిక్కుకొని మృతి చెందినట్లు అక్కడ ఉన్న గల్ఫ్ కార్మికులు ఆదివారం కుటుంబ సభ్యులకు సమచారమందించారు. మృతునికి భార్య శిరిషాతో పాటు ఇద్దరు కుమారులు, వృద్ధురాలైన తల్లి లక్ష్మీ బాయి ఉన్నారు. లింగారేడ్డి మృతి దేహాన్ని తొందరగా స్వంత గ్రామాలకు తెప్పించాలని చింతగూడ సర్పంచ్ అరే జ్యోతి, వైస్ ఎంపిపి సూతరి వినాయ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సీపీఐ జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు



బోనకల్, జులై 31 ప్రజా పాలన ప్రతినిధి: సి పి ఐ ఖమ్మం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామం లో మండల సీపీఐ కార్యవర్గ సమావేశం ఆకెన పవన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారి సమాజంలో సామాన్యుల, శ్రమజీవుల, మధ్యతరగతి ప్రజల, కార్మికులతోపాటు అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పోరేట్ దిగ్గజాల ఆస్తులు పెరుగుతున్నాయని,75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా 28 కోట్ల మంది అతిపేదరికం, 50 కోట్లమంది పేదరికంలో మగ్గుతున్నారని పేర్కొన్నారు. మరో వైపు అంబానీ, అదానీలతోపాటు మరి కొంతమంది నాయకుల ఆదాయాలు మాత్రం పెరుగుతున్నాయని, కరోనాతో ప్రజల ఆదాయాలు తగ్గి ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కొద్దిమంది కుబేరులు మాత్రం ఆదాయాలను ఎలా ఆర్జిస్తున్నారో తెలిపాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల జీవన ప్రమాణాలుమెరుగుపడటం లేదని విచారం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద ప్రజల బతుకులు చితికిపోయాయన్నారు. ఉపాధి అవకాశాలు సృష్టించి లాభాలు ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని, తెగనమ్మి అంబానీ, అదానీలకు చౌక ధరకు అప్పగిస్తున్నారని, జాతీయ బ్యాంకులను లూఠీ చేస్తున్నారన్నారు. రక్తతర్పణతో సాధించు కున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ, మతం పేరుతో ప్రజల మధ్య విభజన తెచ్చి మైనార్టీలపై దాడులు చేస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు భిన్నంగా వ్యవహరిస్తూ రాజ్యాంగాన్ని కూడా మార్చే ప్రమాదకర దోరణులను బీజేపీ ప్రభుత్వం పెంచుతుందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, మాటలు బారెడు చేతలు మూరెడు లాగా కెసీఆర్ ప్రభుత్వం తయారైందన్నారు. ఈ పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, ప్రజల హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఈ పూర్వరంగంలో సుదీర్ఘపోరాటాలు, త్యాగాల చరిత్ర కలిగిన, దేశ స్వాతంత్ర్య పోరాటంలో నిజాం విముక్తి పోరాటంలో ప్రధానపాత్ర వహించి, ప్రజల నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిష్టు పార్టీ సీ.పి.ఐ జిల్లా 22వ మహాసభలు వైరాలో జరుగుతున్నాయన్నారు. ఈ జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున ప్రజల హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జాగర్లమూడి రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, ఏలూరి పూర్ణచందు, గూడిద కృష్ణ, వంగల హన్మంతరావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీకి రెగ్యులర్ వీసీ నియమించాలి

హైదరాబాద్: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీపీఐ సీనియర్ నేత నారాయణ లేఖ రాశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులపై అధికారుల వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వర్సిటీకి రెగ్యులర్ వీసీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాసిరకం ఆహారం అందిస్తున్నారని, హాస్టల్ నిర్వహణ వర్సిటీ చేతుల్లోనే ఉండాలని కోరారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సన్మానించిన టియస్ యుటియఫ్ నాయకులు



బోనకల్, జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి: పదవ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధించిన బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తాటి అంజలి , ఉపాధ్యాయ బృందానికి టీఎస్ యుటిఎఫ్ బిసి వెల్ఫేర్ గురుకుల సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో గురుకుల పాఠశాలలు 100% ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇదే వరవడిని కొనసాగించాలని ఫలితాలు వలన ప్రభుత్వ పాఠశాల పట్ల తల్లిదండ్రులకు, విద్యార్థులకు మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీవి నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి వి. రాంబాబు, బోనకల్ మండల బాధ్యులు ప్రీతం , బీసీ గురుకులాల రాష్ట్ర సబ్ కమిటీ కో కన్వీనర్ లివింగ్టన్, ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల కన్వీనర్ స్వర్ణలత, భద్రాద్రి కొత్తగూడెం కన్వీనర్ పద్మజ, కో కన్వీనర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



మేడిపల్లి, జూలై31 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్లో బోనాల పండుగ ఉత్సవాలను అంగరంగ వైభముగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ, శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగ ఉత్సవాల కార్యక్రమంలో కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఎం బి ఎస్ ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతి సుమంత్ రెడ్డి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, గడ్డం రవికుమార్, వేముల సంతోష్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, స్వీట్ హౌస్ రాజు, గొరిగే ఐలేష్ ,అరటికాయల వంశీ ముదిరాజ్ టిఆర్ఎస్ నాయకుల్ను, కార్యకర్తలు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం వరద బాధితులు కోసం




మధిర జూలై 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ప్రస్తుతం వర్షాలు బాగా ఉండి గోదావరి పరివాహక ప్రాంతాలు నీట మునిగిన ఎన్నో గిరిజన కుటుంబాల బిడ్డ గోడు అంత ఇంత కాదు. వీరి దయనీయ పరిస్థితి చూసి చలించి రాష్టంలో పేరు గాంచిన టీఎస్ యుటిఎఫ్ వరద బాధితుల సహాయం నిమిత్తం సేకరించిన విరాళాలతో పాత బట్టలు సేకరణలో అనేక మంది దాతలు ముందు కొచ్చారు. ఇవి కాక గత 10 ఏళ్ళు గా నడుస్తూ న్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్ నుండి ప్రముఖ సామాజిక సేవకుడు (లంకా సేవ ఫౌండేషన్ నిర్వహు కులు) లంకా కొండయ్యకు మేము సైతం వరద బాధితులు కోసం మానవతాదృక్పథంతో మధిర పురప్రముఖులు అనేక మంది వారిలో ప్రముఖ ఆర్య వైశ్య కుటింభికులు కురువెళ్ల కృష్ణ దంపతులు మరియు అమ్మవారి కళ్యాణ మండపం సభ్యులు దొడ్డ శ్రీనివాస రావు . వేముల ఆంజనేయులు అబోతు గిరి ప్రసాద్ కొల్లా ప్రసాద్ రావు కొల్లా శ్రీనివాసరావు వెలివెల శ్రీధర్ వ్యవసాయశాఖ ఏవో అనిల్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయ లు జి నారాయణ ఇంకా అనేక మంది దాతలు ముందు కొచ్చి వస్త్రాలు వితరణ గా ఇవ్వ గా వీటిని టి ఎస్ యు ఎఫ్ బృందం నకు అందించగా వారు వరద బాధితులకు స్వంత ఖర్చులు తో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు అందించి మానవత్వ%శీ%ను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తన వంతుగా మేము సైతం వరద బాధితులకు కోసం అంటూ ముందు కొచ్చిన దాతలకు కొండయ్యకు వాలంటర్ పేరునా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అలాగే ఈ మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం సర్వీస్ గురించి సమాజంనకు మీడియా పరంగా తమ వంతు గా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా గౌరవ పాత్రికేయులుకు పేరు పేరునా శిరస్సు వంచి నమస్కారం చేస్తూన్నట్లు లంకా కొండయ్య ప్రేమ పూర్వక%శీ%గా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు అంజి గోపి సన్నీ పండు కరుణ లియోనా అది మూలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు మార్గంలో నడవాలి..

### టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ సుదర్శనం..



కల్లూరు, జులై 31 (ప్రజాపాలన న్యూస్):సమాజంలో కొందరు దుష్టులు ఉంటారని, అటువంటి వారి మార్గాన నడవకుండా యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. డేవిడ్ సుదర్శనం అన్నారు. ఆదివారం కల్లూరులో జరిగిన ఆరాదనలో ఆయన ప్రసంగించారు. క్రైస్తవులు అంటే యేసుక్రీస్తు సూచనలను అనుసరించిన వారే నిజమైన క్రైస్తవులన్నారు. ప్రజలు ఏమైనా తప్పులు చేస్తే వాటికి ఒప్పుకొని, ఇకనుంచి తప్పులు చేయకుండా యదార్థవంతమైన జీవితం గడపాలని సూచించారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ యేసుక్రీస్తు మార్గాన నడిస్తే జీవితం సార్థకతమవుతుందన్నారు. తప్పుడు పనులు చేస్తే ఏదో ఒక రోజు శిక్ష అనుభవించక తప్పదన్నారు. మానవాళి మనుగడ కోసమే యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ఆయన ఆజ్ఞలను అనుసరించి నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణి




కోరుట్ల, జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి):ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ కళ్యాణ భవనములో ఉచితంగా పెరటి మొక్కలను పంపిణీ చేశారు. ఇందులో మందార,మల్లె, గులాభి,పారిజాతం,చక్రం మల్లె మొ.పూల మొక్కలుబదాం,జామ,సీతాఫల్,ఉసిరి, నిమ్మ,దానిమ్మ మొ.పండ్ల మొక్కలు, కదంబం,రావి,అశోక,మర్రి మొదలగు వృక్ష జాతులకు సంబంధించిన 5000 మొక్కలు ఉచితంగా వితరణ చేయడం జరిగిందని అవోపా అధ్యక్షులు దొంతుల సుందర వరద రాజన్ తెలిపారు.కాగా ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో గత పది సంవత్సరాలుగా ఉచితంగా మొక్కల పంపిణీ అవోపా ఆద్వర్యంలో నిర్వహించడం అభినందనీయమనీ, ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమనీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సుధీర్ అన్నారు.ఈ సందర్భంగా అవోపా నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు దొంతుల సుందర వరద రాజన్, కార్యదర్శి సిరుప పూర్ణచందర్, కోశాధికారి మోటూరి ప్రవీణ్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సుధీర్ మాజీ అధ్యక్షులు మంచాల జగన్, కోటగిరి ప్రసాద్, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ రావికంటి పవన్ కుమార్, మేడి కిషన్,అల్లాడి మహేష్, ముక్క రాము, ఎలుగందుల శ్రీనివాస్, మానుక సత్యనారాయణ మూర్తి, బొడ్ల అంజనేయులు, మోటూరి రవీందర్, శక్కరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దండుమైలారం గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి :ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారం ప్రతి గ్రామానికి ఉంటుందంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సంక్షేమ పథకాలతోటి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా దేశంలోనే మన రాష్ట్రం నెంబర్ వన్ గా చూడాలన్నది ఆయన లక్ష్యం అని కార్యకర్తలకు సూచించారు. పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పార్టీని ప్రతిష్ట చేయడం కోసం కృషి చేయాలి అని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుగ్గరాములు, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బూడిద రాంరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , కోపరేట్ బ్యాంకు చైర్మన్ బిట్ల వెంకటరెడ్డి , టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేష్,పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రణధీర్ రెడ్డి,జగయ్య,మంగ వెంకటేష్ ,గుండ్ల కృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉక్కుల బాషా, సహదేవ్, నర్సింహ, సంతోష్, విక్రమ్, శివారెడ్డి, అంజి, నవీన్, బీర్ల ఐలయ్య, శ్రీశైలం, లింగయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అక్రమ కట్టడాలను,అనుమతి లేకుండా యథేచ్ఛగా బోర్లు వేయడాన్ని ఆపాలని జిల్లా కలెక్టర్ కి అధికారులకు ఫిర్యాదు చేసిన టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 31 ప్రజా పాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీ సాయిరాం నగర్ లో అక్రమ కట్టడాలను,అనుమతి లేకుండా బోర్లు వేయడం ఆపాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదుగతంలో శ్రీ సాయిరాం నగర్ ప్రభుత్వ స్థలంగా గుర్తించి పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఈ భూమిని మిగులు భూమిగా గుర్తుంచి వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న దండెం రాంరెడ్డి. త్వరలోనే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తం ఆయన తెలిపారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## కొత్త పరిచయాలు - అనుబంధాలు



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

ఎలగందుల కరీంనగర్‌కు సమీపంలో ఉండడం వల్ల ఊరివాళ్ల యువకులతోపాటు పెద్దలు కూడా రోజూ కరీంనగర్‌కు వెళ్లివస్తుంటారు. పేరుకు పల్లెటూరే గానీ, కరీంనగర్‌లోని ఒక కాలనీలాగా కరీంనగర్‌కు పోయి వస్తుంటారు. కరీంనగర్ టౌన్‌లో రాజకీయాలు చెలాయిస్తుంటారు. కరీంనగర్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో ఎలుగందులకు చెందిన వీరేశం పని చేస్తుంటాడు. ఆయన ద్వారా ఎలుగందులలో చాలామందికి ఎంప్లాయిమెంట్ కాల్స్ రావడం, తొందరగా ఏదో ఒక ఉద్యోగంలో చేరవచ్చు అని అనుకునేవారు.

***కస్తూరి రాజనర్సింహులు - రిటైర్డ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్:***

శ్యామలతో పెళ్లివల్ల ఎన్ని బంధుత్వాలు పెరిగాయో!. ఎన్ని రకాలుగా ఆ సంబంధాలు కొనసాగుతూ వచ్చాయో! శ్యామల పెద్ద మేనమామ అనుకోకుండా ఎంతగానో జీవితంలో పెనవేసుకుపోయారు. ఎలుగందులలో ఉద్యోగంలో చేరిన తర్వాత శ్యామల పెద్ద మేనమామ కస్తూరి పెద్ద రాజనర్సయ్యను కలిశాను. ఆయన కొ-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసి 1974లో డిస్ట్రిక్ట్ కొ-ఆపరేటివ్ రిజిస్ట్రార్‌గా రిటైరయ్యారు. తొలినాళ్ల ఉద్యోగంలో అధికారులకు ఫోను చేయడం, ఉద్యోగ నిర్వహణ గురించి అనేక సూచనలు చేసి ఎంతో నైతిక మద్దతు ఇచ్చాడు.

వారి పెద్ద కొడుకు డా॥ సతీష్ ఇఎన్‌టి స్పెషలిస్ట్‌గా, కోడలు డా॥ సుగుణ గైనకాలజిస్టుగా సిద్దిపేటలో రోహిణి నర్సింగ్ హోమ్‌తో సుప్రసిద్ధులు. కస్తూరి సతీష్ కూడా మా బ్యాచీయే. కరీంనగర్‌లో చదువుకున్నాడు. 2013లో ప్రచురించిన 'కాలం తెచ్చిన మార్పు' కథల సంపుటిని ఈ దంపతులకు అంకితం ఇచ్చాను.

కస్తూరి పెద్ద రాజనర్సయ్యగారు ఎన్నో సహకార సంఘాలను పెట్టించాడు. కొందరు తన కళ్లముందే వ్యాపారంలో బాగా ఎదగడం చూశాడు. ఒకరిని వ్యాపారంలో ప్రవేశపెట్టాలనుకున్నాడు. అలా చిన్న కొడుకు కస్తూరు రాజేష్‌తో కరీంనగర్ క్లాక్‌టవర్‌కు తూర్పున కస్తూరు రాజనర్సయ్య పేరిట షాపు ప్రారంభించి. ఫ్యాన్లు, కుట్టు మిషన్లు, బీరువాలు అమ్మేవారు. అలా కస్లూరి రాజేష్ వ్యాపారవేత్తగా, కరీంనగర్ నగర పద్మశాలి సంఘం నాయకుల్లో ఒకరుగా ఎదిగారు. కస్తూరి రాజనర్సయ్య, బాలె భూమరాజం చిన్ననాటినుండి స్నేహితులు. వీరు కరీంనగర్‌లో ఆర్టీసి వర్క్‌షాప్ ఎదురుగా పద్మశాలి హాస్టల్‌కోసం స్థల సేకరణలో, భవన నిర్మాణంలో తమ తోడ్పాటును అందించారు. కస్తూరి సతీష్‌కు ముగ్గురు కూతుళ్లు. కస్తూరి రాజేష్ - కృష్ణవేణి దంపతులకు ఇద్దరు కొడుకులు. అందరికి పెళ్లిల్లు అయ్యాయి.

***ఇల్లు, కిరాయిలో కులం పాత్ర:***

ఇల్లు కిరాయికి దొరకడంలో కులం పాత్ర చాలాకాలం కొనసాగుతూ వచ్చింది. మీదేం కులం అని పరోక్షంగా తెలుసుకున్నాకే కిరాయకు ఇచ్చేవారు. మా హాస్టల్ సిబ్బందికి నేను పద్మశాలి కులమని తెలిసిపోయింది. ఎలా తెలుసుకున్నారో తెలియదు.

హాస్టల్ సిబ్బంది జి. దేవేంద్ర కామాటి, మల్లయ్య కుక్ కలిసి కిరాయి ఇల్లు వెతికారు. సార్ పద్మశాలి కనుక పద్మశాలి అయిన గాలి రామయ్యగారి ఇంట్లో ఉండవచ్చు అని వెతికినట్టున్నారు. నెలకు పది రూపాయల కిరాయ. ఒకే పెద్ద గది. చిన్న సంసారానికి సరిపోతుంది.

ఒకే ఒక గది. ఆ తర్వాత మొత్తం అందరూ వాడుకునే చతుశ్శాల భవంతి మధ్యలో సూర్యరశ్మి వచ్చేవిధంగా, వాన నీళ్లు పోయేవిధంగా నిర్మాణం. ఆ ఒకే గదిలో శ్యామల, నేను, పాణి ముగ్గరం సర్దుకున్నాము.

గాలి రామయ్య, గాలి పాపమ్మ గారల ఇల్లు చాలా పెద్దది. ఐదు కుటుంబాలు కాపురం ఉంటున్నాం. 1) గాలి రామయ్య కుటుంబం, వారి పిల్లలు. 2) తుమ్మూరు పద్మనాభం తెలుగు పండిట్ సార్, వారి పిల్లలు. 3) ఐత్‌పల్లికి చెందిన టీచరమ్మ. పేరు గుర్తు లేదు. ఆమె తమ్ముడిని, చెల్లెలిని బాగా పైకి తీసుకురావాలని పెళ్లి చేసుకోలేదు. ఒకరే ఉండేవారు. అప్పుడప్పుడు తమ్ముడు, చెల్లెలు వచ్చి వెళ్లేవారు. 4) మాదొక చిన్న కుటుంబం. 5) ఇంటికి తూర్పున బావి దగ్గర వ్యవసాయం చేసే చంద్రమ్మ కుటుంబం. వాళ్లు పద్మనాభం సారు వాళ్ల ఆవును, బర్రెను కూడా పెంచేవారు. వాళ్ల కొడుకు ఆ తర్వాత హాస్టల్లో వాచ్‌మెన్‌గా ఉద్యోగం సంపాదించుకున్నాడు.

పద్మనాభం సార్‌ది స్వంత ఊరు కూడా ఎలుగందులే. స్వంత ఇల్లు కూడా ఉండేది. ఇక్కడ సౌకర్యంగా ఉంటుందని గాలి రామయ్యగారి ఇంట్లో ఉంటున్నారు. గాలి రామయ్య, గాలి పాపమ్మ దంపతులకు అనేకమంది బంధుమిత్రులు. వారంతా నాక్కూడా బంధుమిత్రుల్లాగా మారిపోయారు.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# మానవత్వం చాటిన మెకానిక్ సంఘం

**గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న మెకానిక్ కి ఆర్థిక సాయం**



బోనకల్, జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ దోబ వీరబాబు కు గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నాడు, తన చికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో కావడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. తన కుటుంబ పోషణ భారంగా మారి ఇబ్బంది పడుతున్న వీరబాబు కుటుంబానికి చేయూత అందించాలని బోనకల్ మండలం మెకానిక్ సంఘం అధ్యక్షుడు గోగులు రామారావు ఆలోచించి జిల్లా మెకానికల్ సంఘం అధ్యక్షుడు వంగల కొండలరావు, జిల్లా ఉపాధ్యక్షుడు, వలి పాషా దృష్టికి తీసుకువెళ్లి వీరబాబు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని కోరడంతో స్పందించిన వారు జిల్లాలోని మెకానికులకు ఫోన్ చేసి ఆర్థికంగా సాయం చేయాలని కోరడంతో మెకానికులు వారికి తోచినంత సహాయం చేసి వసూలైన 28000 రూపాయలు నగదును మెకానిక్ వీరబాబు కు సహాయం అందించారు. జిల్లాలో టు వీలర్ మెకానికులు ఆర్థికంగా గాని, యాక్సిడెంట్లు వల్ల గాయపడిన వారికి ప్రతి ఒక్కరికి మేమున్నామంటూ జిల్లా టు వీలర్ అసోసియేషన్ బాధితులకు భరోసా కల్పించారు. ఆర్థిక సాయం అందించిన మెకానిక్ సంఘానికి గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెకానికల్ సంఘం అధ్యక్షుడు వంగల కొండలు, జిల్లా ఉపాధ్యక్షుడు వలి భాష, బోనకల్ మండలం మెకానిక్ సంఘం అధ్యక్షుడు గోగుల రామారావు, ఖమ్మం టౌన్ సెక్రటరీ లింగన్న, బోయిన మురళి, మధిర టౌన్ సెక్రటరీ గొల్లపల్లి శ్రీనివాస చారి,మెకానికులు అశోక్, దుగ్గిపోయిన తరుణ్, పుట్ట నాగేశ్వరరావు, పుట్ట నరసింహారావు, జమలయ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# యంత్రప్రతిష్ఠ, పూర్ణాహుతి పూజలో పాల్గొన్న గోదావరి దంపతులు



వికారాబాద్ బ్యూరో 31జూలై ప్రజాపాలన : ఆంజనేయం మహావీరం బ్రహ్మవిష్ణు శివాత్మికం తరణార్క ప్రభో శాంతం రామదూతం నమామ్యహం. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లిలో శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం యంత్ర ప్రతిష్ట పూర్ణాహుతి తీర్థ ప్రసాదం మహాశీర్వచనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలంపల్లి గ్రామానికి చెందిన పుణ్య దంపతులు గోదావరి వెంకటేశం గోదావరి పుష్పలతలతో పాటు మాచన్న గారి సౌమ్య మాచన్న గారి సౌజన్యలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూలి బసవలింగం పటేల్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నూలే బసవంత రాజు పటేల్ జ్ఞాపకార్థంతో నిర్వహించిన శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ధ్వజస్తంభం పున ప్రతిష్టాపన కార్యక్రమాలు గత మూడు రోజుల నుండి భక్తుల సందడితో జరిగాయి. వేద పండితుల వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణమంతా ప్రతిధ్వనించాయి. ఆలంపల్లి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు పారి పంటలతో పాటు పశుపక్షాదులను ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.

# రక్షిత కౌలుదారులు తరతరాల నుండి సాగు చేస్తున్న వారికి పట్టాలు వెంటనే ఇవ్వాలి



ఇబ్రహీంపట్నం జూలై 31 ప్రజాపాలన ప్రతినిధి.:తాటిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన రక్షిత కౌలుదార్ల మీటింగులో మాట్లాడుతున్న అఖిలభారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి గారు మాట్లాడుతూ నంది వనపర్తి ఓంకారేశ్వర దేవాలయంపెరు తో 1400 ఎకరాల భూమి వుంది. కానీ1952 భూ చట్టం రాకముందు నుండి రైతులు ఈ భూములు దున్నుతున్నారు 1950 లో 37ఏ టేనెంటూ సర్టిఫికెట్ రైతులకు ఇచ్చినారు. భూస్వాములు రైతులను మోసం చేసి 38ఈ సర్టిఫికెట్ రైతులకు రాకుండ చేసి 1952 లో దేవుని పెరు రాసి ఈ భూమి దేవునిదని చెప్పుతున్నారు వాస్తవాలను పరిశీలిస్తే ఈ భూమి రైతులది కాబట్టి తరతరాల నుండి ఇప్పటివరకు రైతులు ఈ భూమిని నమ్ముకొని సేద్యం చేస్తున్నారు. ఇందులో భావులు భోర్లు త్రవ్వినారు కరంటు మంజూరైంది ఈ భూములను రాళ్ళు రప్పలు తొలగించి అభివృద్ధి చేసి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు కావల్సుకోని రైతులను భూమి నుంచి వెళ్లగొట్టడం కోసం ప్రయత్నం జరుగుతుంది ఈ ప్రయత్నాలను విరామించుకొని రైతులకే పట్టాలు ఇవ్వాలి రైతులకు మోసం చేసే చేస్తే రైతుల పక్షాన పెద్దఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేస్తాము . ఇదే భూమిలో సర్వే నంబర్ 211 201 204 లో 380 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అధికారులు గుర్తించి నారు దీన్ని ఫార్మాసిటీ కి ఇయ్యాలని ప్రజా ప్రతినిధులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు ఈ ప్రయత్నం మానుకుని సాగు చేస్తున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏ నర్సింహ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య తాటిపర్తి సర్పంచి దూస రమేష్ జె రాములు ఉపసర్పంచ్ నర్సింహా సంజీవ డి. కృష్ణ డి. బుగ్గారాములు రాములు రైతులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 31 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని చెర్లపటేల్ గూడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల ఆధ్వర్యంలో నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం నిర్వహించిన ఉత్సవ కమిటీ నిర్వాహకులను వారు అభినందించారు,అనంతరం గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి ప్రత్యేకంగా శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబలపల్లి గీత రామ్ రెడ్డి,ఎంపిటిసి అంకిల ఆంజనేయులు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దల తదితరులతో కలిసి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,మాజీ జడ్పిటీసీ కర్ణటి రమేష్ గౌడ్,సర్పంచ్లు బూడిదరామరెడ్డి,వంగటి కవిత తిరుమల్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం యువజన అధ్యక్షులు జెర్కొని రాజు, టిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,మాజీ ఎంపిటిసిలు పంది మైసయ్య, జకుల లక్ష్మయ్య యాదవ్,ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ల బర్ల జగదీష్ యాదవ్,యాచారం రవీందర్, టిఆర్ఎస్వి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మేలారం విజయ్ కుమార్, టిఆర్ఎస్వి మండల్ ఉప అధ్యక్షులు కాలే శివ కుమార్, రవీందర్, శివ,గ్రామ వార్డ్ సభ్యులు పి నవీన్ గౌడ్,సుబురి నిర్మల, చిట్టి అండాలు,నాయకులు బిక్షపతి యాదవ్,రఘు గుప్తా,కర్రే శేఖర్, చిన్న నాయక్‌ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రియల్ హీరో సోను సూద్ పుట్టినరోజు వేడుకలు



బోనకల్ ,జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో రియల్ హీరో సోను సూద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోను సూద్ అభిమాని గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 49వ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంజాబ్ లోని మోగ పట్టణంలో జన్మించిన సోనూసూద్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని లాక్ డౌన్ సమయంలో రియల్ హీరోగా మారాడని, వేల మంది వలస కార్మికులను తమ స్వస్థలాలకు పంపించి రియల్ హీరోగా మారాడని, సొంత డబ్బుతో వారిని ఇళ్లకు పంపించి ప్రశంసలు పొందారని ప్రభుత్వాలు చేయలేని పనులను చేసి అందరి మనసులో చోటు సంపాదించుకున్నారని అన్నారు. వారి పుట్టినరోజు తో పాటు వారి పిఏ హరీష్ పుట్టినరోజును కూడా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రామాపురం ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, గార్లపాడు వైస్ సర్పంచ్ తాతా లక్ష్మీనారాయణ, అభిమానులు కనకపుడి కోటి,గంధం పుల్లయ్య, వంశి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం సీజనల్ వ్యాధి నుండి కాపాడుకోవాలి: మున్సిపల్ చైర్మన్



మధిర జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఆదివారం పది గంటల పది నిమిషాలు కార్యక్రమాలో ఈరోజు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ వారి గృహంలో స్వయంగా నిర్వహించడం జరిగినదిఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా మరియు టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎవరికి వారు ప్రతి ఆదివారం పది గంటల పది నిమిషాలు కార్యక్రమంలో పాల్గొని వారి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలి అలాగే సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు

# చెంగిచెర్ల బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి




మేడిపల్లి, జులై31 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో బోనాల పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకొని బోనాల సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చెంగిచెర్లలోని శ్రీ పోచమ్మ, కొండ పోచమ్మ అమ్మవారి ఆలయాలను మేయర్ సామల బుచ్చిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, కోఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త పాండు గౌడ్,3వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదములు తీసుకున్నారు.

# మొహరం ఉత్సవాలు ప్రారంభం



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి జూలై31 : కుల మతాలకతీతంగా హిందూ- ముస్లిం సోదరులు జరుపుకునే మొహరం ఉత్సవాలు ప్రారంభం అయినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు అబ్దుల్ లతీఫ్, ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బి.గుల్షన్ ఆదివారం తెలిపారు. ఈ నెల 31 నుంచి పది రోజులపాటు ఉత్సవాలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. మొహరం ఉత్సవాలు ఖతిబ్ ముజీబుర్ రహమాన్ ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు. కొడంగల్ పట్టణంలోని జామే మజీద్ పక్కన గల హల్ సాబ్ పీర్ల మసీద్, ఇమామ్ ఖాసిమ్, అలీ అబ్బాస్, ఖూని అలావ్, అ లవ్ హుస్సేన్, అలీ అస్గర్, బారా ఇమామ్, పోలీస్ స్టేషన్ సమీపంలోగల హసేన్ హుస్సేన్ పీర్ల మసీదులలో పీర్ల ప్రతిష్ఠాపనతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో జరిగే మొహరం ఉత్సవాలకు భీమండి, కర్నాటక, మహారాష్ట్ర, బీదర్, అహ్మదాబాద్, సోలాపూర్, పూణే, తదితర ప్రాంతాల నుంచి కుల మతాలకతీతంగా హిందూ-ముస్లీం సోదరులు తరలివస్తారన్నారు. మెహరం ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని వారు కోరారు.

# క్లీవేజ్ తో మతులు పోగొడుతున్న బుల్లితెర రాములమ్మ



తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు యాంకర్ గా శ్రీముఖి చాలా సీనియర్. సరైన షో లు పడటం లేదు కాని.. ఆఫర్ వచ్చే ఖచ్చితంగా తానేంటో నిరూపించుకునే ప్రతిభ ఉన్న యాంకర్ శ్రీముఖి అనడంలో సందేహం లేదు. నటిగా కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించిన శ్రీముఖి యాంకర్ గా ప్రస్తుతం అన్ని ఛానల్స్ లో ఏదో ఒక కార్యక్రమం ద్వారా కనిపిస్తూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు ఆ షో ఈ షో అని కాకుండా.. ఆ ఛానల్ ఈ ఛానల్ అని కాకుండా అన్ని ఛానల్స్ లో అన్ని చోట్ల కనిపించే ప్రయత్నం చేస్తోంది. ఇదే సమయంలో ఈ అమ్మడి సోషల్ మీడియా పేజీలను ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ పేజీలను ఫాలో అయ్యే వారికి పండగే అనడంలో సందేహం లేదు. అన్ని రకాల ఫోటోలను మరియు వీడియోలను అక్కడ షేర్ చేస్తూ ఉంది. హీరోయిన్స్ స్థాయి లో అది కూడా బాలీవుడ్ హీరోయిన్స్ స్థాయిలో ఈ అమ్మడు అందాల ఆరబోత చేస్తూ తన ఫాలోవర్స్ ను మత్తులోకి దింపుతుంది. అందాల ముద్దుగుమ్మ శ్రీముఖి తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోకు అభిమానులు ఫిదా అవుతున్నారు. క్లీ వేజ్ షో తో మతి పోగొట్టేంతగా శ్రీముఖి అందం ఉందంటూ సోషల్ మీడియాలో జనాలు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో శ్రీముఖి ఫోటోలు షేర్ చేయడం కామన్ విషయం.. కాని ఈ స్థాయిలో అందాల ఆరబోత చేయడం అనేది ఖచ్చితంగా సమ్ థింగ్ స్పెషల్ అంటూ కామెంట్స్ వస్తున్నాయి. బుల్లి తెర దాటి ఈ అమ్మడి అందాల ఆరబోత వెండితెర వరకు వెళ్లాలంటూ చాలా మంది కోరుకుంటున్నారు. ఇప్పటికే వెండి తెరపై కనిపించినా కూడా సరైన సక్సెస్ పడలేదు. తెలుగు అమ్మాయి అవ్వడం వల్ల హీరోయిన్ గా పెద్ద సినిమాల్లో ఆఫర్ రాలేదు.. చిన్నా చితక సినిమాల్లో నటించినా అవి బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. ప్రస్తుతం ఈ అమ్మడు చిరంజీవి నటిస్తున్న ఒక సినిమాలో నటించింది. ఆ సినిమా తో నటిగా వెండి తెర జర్నీ ఫుల్ స్వింగ్ లో సాగుతుందేమో చూడాలి.

# గ్యాంగ్ స్టర్ స్టోరీతో మళ్లీ మ్యాజిక్ చేస్తారట!



బ్లాక్ బస్టర్ హిట్ కాంబినేషన్ అంటే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంటారు. వీళ్లు మళ్లీ కలిసి సినిమా చేస్తే చూడాలని ఆ మ్యాజిక్ ని మళ్లీ రిపీట్ చేయాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటుంటారు. తాజాగా అలాంటి కాంబినేషనే మరోసారి కలిసి పని చేయబోతోంది. వివరాల్లోకి వెళితే.. కమల్ హాసన్ నటించిన విక్రమ్ మూవీలో రోలెక్స్ గా నటించి చివరి ఐదు నిమిషాలు హీరో సూర్య అదరగొట్టిన విషయం తెలిసిందే. గ్యాంగ్ స్టర్ గా అత్యంత భయానకంగా వ్యవహరించే పాత్రలో సూర్య నటించిన తీరు ప్రతీ ఒక్కరినీ షాక్ కు గురిచేసింది. త్వరలో ఇదే తరహా గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించబోతున్నాడట. ప్రస్తుతం బాల డైరెక్షన్ లో వనంగాన్ లో నటిస్తున్నాడు. సూర్య సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ పై రూపొందుతోంది. తెలుగులో ఇదే మూవీని అచలుడు పేరుతో రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీ తరువాత సూర్య లేడీ డైరెక్టర్ సుధా కొంగరతో ఓ భారీ మూవీ చేయబోతున్నారట. వీరిద్దరి కలయికలో రూపొందిన సూరారైపోట్రు సంచలన విజయాన్ని సాధించడమే కాకుండా హీరో సూర్యకు జాతీయ స్థాయిలో అవార్డుని తెచ్చి పెట్టింది. మొత్తం ఐదు విభాగాల్లో అవార్డుల్ని దక్కించుకుని అశ్చర్యపరిచింది. ఏయిర్ డెక్కన్ ఫైండర్ జి.ఆర్ గోపీనాథ్ జీవిత కథ ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. ఈ నేపథ్యంలో మరోసారి ఇలాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్ కలిసి వర్క్ చేయబోతున్నారట. పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీ వుంటుందని తెలుస్తోంది. అంతే కాకుండా గ్యాంగ్ స్టర్ స్టోరీగా ఈ మూవీని తెరపైకి తీసుకురానున్నారట. ప్రస్తుతం సుధా కొంగర సురారైపోట్రుని హిందీలో రీమేక్ చేస్తున్నారు. సూర్య ప్రొడ్యూస్ చేస్తున్నఈ మూవీలో బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీ పూర్తి కాగానే సూర్య తో సినిమా చేయబోతున్నారట. ఈ మూవీని హొంబలే ఫిలింస్ నిర్మించే అవకాశం వుందని తెలుస్తోంది.

# లైగర్ తో అర్జున్ రెడ్డి మ్యానియా రిపీట్ కానుందా?




యంగ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా లైగర్. ఈ చిత్రం లో విజయ్ దేవరకొండ బాక్సర్ గా నటిస్తుండటం విశేషం. పాన్ ఇండియా మూవీ గా విడుదల కానున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. అయితే అర్జున్ రెడ్డి చిత్రం ఇండస్ట్రీ లో గేమ్ చేంజర్ అనడం లో ఎలాంటి సందేహ లేదు. అయితే ఆ చిత్రం ఆగస్ట్ 25 న విడుదలైంది. మళ్ళీ అదే ఆగస్ట్ 25 కి లైగర్ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. అదే మ్యానియా రిపీట్ అవుతుంది అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెజెండరీ బాక్సర్ మైక్ టైసన్, రమ్య కృష్ణ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన హీరోయిన్ గా బాలీవుడ్ హాట్ బ్యూటీ అనన్య పాండే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఫ్యాన్స్ కోసం ప్రభాస్ ట్రిపుల్ ధమాకా!

టాలీవుడ్ లో స్టార్ హీరోలు గత కొన్నేళ్లుగా ఏడాదికి ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తూ వస్తున్నారు. దీనిపై గత కొంత కాలంగా విమర్శలు వినిపిస్తూనే వున్నాయి. అయితే తాజాగా కరోనా తరువాత చాలా మంది హీరోల పంథా మారింది. ఒక్కో హీరో ప్రస్తుతం రెండు నుంచి మూడు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా వున్నారు. నాని లాంటి వాళ్లు కూడా మూడు సినిమాలతో బిజీగా గడిపేస్తున్న విషయం తెలిసిందే. అయితే స్టార్ హీరోల్లో ప్రభాస్ మాత్రం ఒక్కో సినిమాకు మూడేళు తీసుకుంటున్నారని కామెంట్ లు చేస్తున్నారు. విమర్శల్లో నూ నిజముందని తాజాగా ప్రభాస్ నటించిన సినిమాలు నిరూపించాయి. బాహుబలి తరువాత ప్రభాస్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడానికి ఐదేళ్లు పట్టింది. బాహుబలి 2017లో విడుదలైతే రెండేళ్ల తరువాత సాహోతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఇక రాధేశ్యామ్ రావడానికి మూడేళ్లు పట్టింది. ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్న ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారట. ఇదిలా వుంటే వారికి ప్రభాస్ వచ్చే ఏడాది మర్చిపోలేని ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. మూడేళ్లకు ఒక సినిమా రెండేళ్లకు ఒక సినిమా అంటూ వస్తున్న కామెంట్ లకు గట్టి షాక్ ఇవ్వబోతున్నారట. వచ్చే ఏడాది 2023లో ప్రభాస్ తన అభిమానులకు ట్రిపుల్ ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ నటిస్తున్న తొలి మైథలాజికల్ మూవీ ఆదిపురుష్ వచ్చే ఏడాది జనవరి 12న విడుదల కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా ప్రకటించారు కూడా. 3డీ ఫార్మాట్ లో రూపొందుతున్నఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఇక ఈ మూవీతో పాటు 2023 సమ్మర్ లో ప్రశాంత్ నీల్ తో చేస్తున్న కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సలార్ రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో చేస్తున్న ప్రాజెక్ట్ కె వచ్చే ఏడాది అక్టోబర్ 18న విడుదలయ్యే అవకాశం వుందని అదీ కుదరని పక్షంలో 2024 జనవరికి విడుదల కావచ్చని నిర్మాత ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇది నిజంగా ప్రభాస్



ఫ్యాన్స్ కి ట్రిపుల్ ట్రీటే. మూడేళ్లకు రెండేళ్ల కోసారి ప్రభాస్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూసే ప్రేక్షకులకు ఒకేసారి ఒకే ఏడాది బ్యాక్ టు బ్యాక్ మూడు క్రేజీ సినిమాలని అందించబోతుండటం నిజంగా వారికి పండగే. మరి ఈ సెలబ్రేషన్స్ ని ప్రభాస్ అభిమానులు ఏ రేంజ్ లో సెలబ్రేట్ చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

# ఆ మాయ జగ్గూభాయ్ కి అర్థం కాదట!

అందాల నటుడు శోభన్ బాబు కుటుంబ కథా చిత్రాలకు ఫ్యామిలీ ఎంటర్ టైనర్ లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచి భారీ స్థాయిలో లేడీ ఫాన్స్ ని సొంతం చేసుకున్నారు. ఆయన తరువాత ఆ స్థాయిలో లేడీ ఫ్యాన్స్ ఫాలోయింగ్ ని సొంతం చేసుకున్న హీరో జగ్గూభాయ్ జగపతిబాబు. శుభలగ్నం మావి చిగురు మావిడాకులు శుభాకాంక్షలు పెళ్లి పందిరి వంటి చిత్రాలతో మహిళా ప్రేక్షకుల ఫేవరేట్ హీరోగా మారిపోయారు. ఆ తరువాత నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీనుల కలయికలో వచ్చిన లెజెండ్ మూవీతో కరుడు గట్టిన విలన్గా సెకండ్ ఇన్నింగ్స్ ని ప్రారంభించారు. ఫస్ట్ మూవీతోనే విలన్ గా అదరగొట్టిన జగపతిబాబు ఆ తరువాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కీలక పాత్రల్లో నటిస్తూ వస్తున్నారు.



ఓటీటీల్లోనూ వెబ్ సిరీస్ లు చేస్తున్నారు. ఆయన సాఫ్ట్ క్యారెక్టర్ లో నటించిన తాజా వెబ్ సిరీస్ పరంపర బాహుబలి మేకర్స్ ఆర్కా మీడియా బ్యానర్ లో ఈ సిరీస్ ని నిర్మించారు. తొలి సిరీస్ సూపర్ హిట్ కావడంతో దానికి కొనసాగింపుగా పరంపర 2ని నిర్మించారు. పొలిటికల్ క్రైమ్ డ్రామాగా రూపొందిన ఈ సీరీస్ జూలై 21 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజా సిరీస్ కూడా సూపర్ హిట్ కావడంతో ఈ సందర్భంగా ఓ మీడియాలో ముచ్చటించారు జగపతిబాబు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. రాజకీయాలపై ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పరంపర 2 పొలిటికల్ డ్రామా కావడంతో రాజకీయాలపై వేసిన ప్రశ్నకు జగ్గుభాయ్ స్పందించారు. సినిమానే ఒక మాయ. పాలిటిక్స్ ఒక మాయాలోకం. ఆ మాయాలోకం అర్థం చేసుకోవడం నా వల్లకాదు. నాకంత బుర్రలేదు అంత ఓపిక కూడా లేదు. రాజకీయాల గురించి నేను అసలు ఆలోచించను. నాకు నలుగురితో మాట్లాడే తెలివే లేదు. అలాంటిది రాజకీయాల్లోకి వచ్చి మిగతావాళ్లతో కలిసి ముందుకు వెళ్లడం కష్టం. నాలాంటోడు రాజకీయాలకు పనికిరాడు. పాలిటిక్స్ లో ఫ్రెండ్స్ ఉన్నారు. కలుస్తుంటాను. అంతే గానీ రాజకీయాల్లోకి మాత్రం ప్రవేశించే సాహసం చేయనుఅంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాజకీయాలపై జగ్గూభాయ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# విక్రాంత్ రోణ" పై రాజమౌళి సాలిడ్ రివ్యూ..!

లేటెస్ట్ గా పాన్ ఇండియా సినిమా దగ్గర రిలీజ్ అయినటువంటి మరో భారీ బడ్జెట్ చిత్రం "విక్రాంత్ రోణ". దర్శకుడు అనూప్ భండారి అలాగే కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కాంబోలో తెరకెక్కించిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం రీసెంట్ గానే విడుదల అయ్యి పాన్ ఇండియా లెవెల్లో మంచి ఓపెనింగ్స్ ని అందుకుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా విషయంలో దర్శక ధీరుడు రాజమౌళి ముందు నుంచి కూడా తన సపోర్ట్ ని అందిస్తూ వస్తున్నారు. ఇక లేటెస్ట్ గా అయితే ఈ సినిమా చూసాక తన సాలిడ్ రివ్యూ ని అందించారు. మొదటగా హీరో కిచ్చా సుదీప్ కి కంగ్రాట్స్ చెబుతూ ఇలాంటి ఒక లైన్ పై ఇన్వెస్ట్ చెయ్యడానికి గుట్స్ కావాలని సుదీప్ ధైర్యానికి అభినందలు తెలిపారు. అలాగే సినిమాలో ప్రీ క్లైమాక్స్ సినిమాకి హార్ట్ అని సూపర్బ్ గా ఉందని తెలిపారు. అంతే కాకుండా సినిమా ఇంత బాగా వస్తుందని అనుకోలేదని, సినిమాలో స్పెషల్ మెన్షన్ గా గుడ్డు ఫ్రెండ్ భాస్కర్ కి అందిస్తున్నానని రాజమౌళి తన ఇంట్రెస్టింగ్ రెస్పాన్స్ ని సినిమా చూసాక తెలియజేసారు. దీనితో సుదీప్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989